నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2

ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ ఆదివారం 11-2-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :30 సంచిక:151 పేజీలు:6 వెల: రూ.1/-

చురక

నిజాలు అబద్ధాలు
నేతల్లో రెడీమేడు
స్వార్థానికి ఏదైనా
చెప్పేందుకు రెడీ నేడు.

కొండంతను గోరంత
గోరంతను కొండంత
గోబెల్సును మించి చెప్పే
గొప్పోళ్లు అవుడే వింత

-వేల్పుల నారాయణ
9440433475

మార్చి 5వ తేదీన టీఎస్ ఐసెట్-2024 నోటిఫికేషన్‌ను విడుదల

- జూన్ 4, 5 తేదీల్లో కంప్యూటర్ బేస్డ్ విధానంలో రాతపరీక్ష

హైదరాబాద్ ఫిబ్రవరి 10 (ఎక్స్ ప్రెస్ న్యూ స్):: ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల నిమిత్తం నిర్వహించే టీఎస్ ఐసెట్ ప్రవేశ పరీక్షకు సంబంధించిన షెడ్యూల్ విడుదలైంది. మార్చి 5వ తేదీన టీఎస్ ఐసెట్-2024 నోటిఫికేషన్‌ను విడుదల చేయనున్నట్లు ఐసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ తాటికొండ రమేశ్ వెల్లడించారు. మార్చి 7వ తేదీ నుంచి దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా స్వీకరించనున్నారు. ఎలాంటి ఆలస్య రుసుం లేకుండా ఏప్రిల్ 30వ తేదీ వరకు దరఖాస్తులను సమర్పించొచ్చు. ఆలస్య రుసుం రూ. 250తో మే 17 వరకు, రూ. 500తో మే 27వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవచ్చు. జూన్ 4, 5 తేదీల్లో కంప్యూటర్ బేస్డ్ విధానంలో రాతపరీక్ష నిర్వహించనున్నారు.

తెలంగాణ బడ్జెట్.. ఆరు గ్యారెంటీలకు, పంచాయితీలకు భారీ కేటాయింపులు..

-అంచనా బడ్జెట్..

అంచనా వ్యయం రూ.2,75,891 కోట్లు..
రెవెన్యూ వ్యయం రూ.2,01,178 కోట్లు
మూలధన వ్యయం రూ.29,669 కోట్లు

కటాయింపులు ఇలా..

ఆరు గ్యారెంటీల అమలు రూ.53,196 కోట్లు
ఐటీ శాఖ రూ.774 కోట్లు
పంచాయతీరాజ్ శాఖ రూ.40080 కోట్లు
పురపాలక శాఖ రూ.11,692 కోట్లు
వ్యవసాయ శాఖ రూ.19,746 కోట్లు
ఎస్సీ, ఎస్టీ గురుకుల భవనాలు రూ.1250 కోట్లు
గృహ నిర్మాణం రూ.7740 కోట్లు
నీటి పారుదల శాఖ రూ.28024 కోట్లు
బీసీ సంక్షేమం రూ. 8,000 కోట్లు.
విద్యారంగానికి రూ. 21,389 కోట్లు
వైద్యారోగ్య రంగానికి రూ. 11,500 కోట్లు
గృహజ్యోతి పథకానికి రూ. 2,418 కోట్లు
ట్రాన్స్‌కో, డిస్కమ్‌లకు రూ. 16,825 కోట్లు

తెలంగాణ బడ్జెట్ ను డిప్యూటీ ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ఇవాళ అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. మొత్తం అంచనా వ్యయం రూ.2,75,891 కోట్లు..ఇక రెవిన్యూ వ్యయం రూ.2,01,178 కోట్లు గా చూపారు? మూలధన వ్యయం రూ.29,669 కోట్లు ఉన్నట్లు బడ్జెట్ లో పేర్కొన్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుత? తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందని, ప్రజల కోసం ఎన్ని కష్టాలనైనా ఓర్చుకోవడానికి సిద్ధమని ఆర్థిక మంత్రి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. అమరవీరులు దేనికోసమైతే త్యాగాలు చేశారో వాటిని సాధిస్తామని పేర్కొన్నారు. ఇనుప కంచెలు బద్దలుకొట్టి ప్రారంభమైన ప్రజాపాలన నిరాటంకంగా కొనసాగుతుందని భట్టి చెప్పారు.

ధనిక రాష్ట్రంలోనూ ప్రజలు కష్టాలతో సతమతం కావడానికి గత ప్రభుత్వ విధానాలే కారణమన్నారు. కొందరి కోసం అందరు అన్నట్లుగా గతంలో పాలన కొనసాగిందని బీఆర్ఎస్ పై విమర్శలు గుప్పించారు. మార్పు కోరుతూ స్వేచ్ఛను సాధించుకున్నారంటూ రాష్ట్ర ప్రజలకు భట్టి విక్రమార్క కృతజ్ఞతలు తెలియజేశారు. తమ ప్రభుత్వం మాత్రం అందరి కోసం మనమందరం అనే నూతన స్ఫూర్తితో పనిచేస్తోందన్నారు. ఆరు గ్యారంటీల అమలుకు ప్రాధాన్యత కల్పించడంతో పాటు సంక్షేమం-అభివృద్ధే ధ్యేయంగా బడ్జెట్ ను ప్రవేశపెట్టినట్లు చెప్పారు. కాగా, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన తొలి బడ్జెట్ కావడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది.

తెలంగాణ ప్రజల సంక్షేమం కోసమే ఆరు గ్యారంటీలను ప్రకటించామని పేర్కొన్నారు. బడ్జెట్ ప్రసంగంలో గత ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దుర్భరంగా మార్చేశారని మండిపడ్డారు. ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు ఇచ్చే పరిస్థితి లేకుండా పోయిందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన నష్టాలకు సంబంధించి తమ ప్రభుత్వం మొదట్లోనే శ్వేతపత్రం విడుదల చేసి వాస్తవాలను ప్రజల ముందు పెట్టిందని భట్టి గుర్తుచేశారు. ప్రజా సంక్షేమం కోసం ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడానికి ఇవేవీ తమకు అడ్డుకాదని, ఎంత కష్టపడడానికైనా సిద్ధమని తేల్చిచెప్పారు. ఆరు గ్యారంటీలను అమలు చేసి తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం తెస్తామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వాస్తవదూరంగా ఉందని బీఆర్ఎస్ పై భట్టి విక్రమార్క మండిపడ్డారు. దళిత బంధు పథకానికి బడ్జెట్ లో రూ.17,700 కోట్లు కేటాయించిన గత ప్రభుత్వం.. వాస్తవంలో ఒక్క పైసా కూడా విడుదల చేయలేదని ఆరోపించారు.

నూతన విత్తన విధానం తీసుకురాబోతున్నాం..

నాసిరకం విత్తనాలను, నకిలీ విత్తనాలను అరికట్టేందుకు తమ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని భట్టి విక్రమార్క తెలిపారు. రైతుకు నష్టం చేసే ఏ విత్తన వ్యాపారినీ కూడా తమ ప్రభుత్వం ఉపేక్షించదన్నారు.. నాణ్యమైన విత్తన ఉత్పత్తి విషయాల్లో పురోభివృద్ధి సాధించేందుకు సకల చర్యలు తీసుకుంటున్నాం. ఈ మేరకు త్వరలో ఒక నూతన విత్తన విధానం తీసుకురాబోతున్నామని భట్టి విక్రమార్క తెలిపారు.

అర్హులైన రైతులకు మాత్రమే రైతు బంధు

- వ్యవసాయం చేసే రైతులకు మాత్రమే పెట్టుబడి సహాయం
- రైతు రుణమాఫీ బరాబర్ రద్దు చేస్తాం
-గత ప్రభుత్వంలో జరిగిన అవినీతిపై అన్ని విధాలుగా విచారణ
-అమరవీరుల స్థూపం, అంబేద్కర్ విగ్రహం, సచివాలయం -నిర్మాణాలపై విచారణ
-పదేళ్లు అయినా కేసీఆర్‌కి బడ్జెట్ అంచనా వేయడం రాలేదు
-రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 10 (ఎక్స్ ప్రెస్ న్యూ స్):: తెలంగాణలో రైతు బంధును అర్హులైన రైతులకు అందేలా చూస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. అనర్హులకు రైతు భరోసాఇవ్వబోమని.. వ్యవసాయం చేసే రైతులకు మాత్రమే పెట్టుబడి సహాయం అందిస్తామని స్పష్టం చేశారు సీఎం. బడ్జెట్ సమావేశాల అనంతరం మీడియాతో మాట్లాడిన రేవంత్ రెడ్డి.. గత ప్రభుత్వ విధానాలను తూర్పారబట్టారు. అబద్ధాల ప్రాతిపదికన బడ్జెట్ పెట్టడలుచుకోలేదన్నారు. వాస్తవాలకు దగ్గరగా బడ్జెట్‌ను రూపొందించామన్నారు సీఎం. అబద్ధాలు చెపితే దాన్ని కప్పిపుచ్చుకోవడానికి సంవత్సరం అంతా అబద్ధాలు చెప్పాల్సి ఉంటుందన్నారు. పదేళ్లు అయినా కేసీఆర్‌కి బడ్జెట్ అంచనా వేయడం రాలేదని విమర్శించారు. వాస్తవాలకు అనుగుణంగా బడ్జెట్ ప్రిపేర్ చేసినందుకు భట్టి విక్రమార్కకు అభినందనలు తెలిపారు సీఎం రేవంత్ రెడ్డి. రైతు రుణమాఫీ చేస్తామని పునరుద్ఘాటించారు సీఎం. మిత్తి కట్టలేకనే రైతులు అవమానంతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. కమిషన్ల కోసం టెండర్లు పిలిస్తే గత ప్రభుత్వం లాగే అవుతుందని, రుణమాఫీ బరాబర్ రద్దు చేస్తామన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులను తప్పకుండా రాబడతామన్నారు .

తెలంగాణ భాష ఇలాగే ఉంటుంది..

అసెంబ్లీ ప్రొసీజర్ అంతా స్పీకర్ చూస్తారని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్సీలకు క్షమాపణ చెప్పే అంశం సభా అధికారులు చూసుకుంటారని, తెలంగాణ భాష ఇలాగే ఉంటుందని అన్నారు. 2014లో టీడీపీ బీఏసీ మెంబర్లుగా తనను, ఎర్రబెల్లి దయాకర్ రావును పార్టీ నిర్ణయించిందని, కానీ హరీష్ రావు తనను బీఏసీకి రానివ్వలేదని పేర్కొన్నారు రేవంత్ రెడ్డి.

అవినీతిపై విచారణ..

గత ప్రభుత్వంలో జరిగిన అవినీతిపై అన్ని విధాలుగా విచారణ చేపడతామన్నారు. అమరవీరుల స్థూపం, అంబేద్కర్ విగ్రహం, సచివాలయం నిర్మాణాలపై విచారణ జరిపిస్తామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విజిలెన్స్ విచారణ జరిపామని.. జ్యుడిషియల్ విచారణలో అసలు విషయాలు తెలుస్తాయని చెప్పారు సీఎం. మేడిగడ్డకు వెళ్దామని ఎమ్మెల్యేలందరినీ ఆహ్వానించానని చెప్పిన సీఎం.. 13వ తేదీన బీఆర్ఎస్ వాళ్లకు మీటింగ్ ఉంటే వేరే తేదీ చెప్పినా తాము ఆలోచిస్తామన్నారు. ఒకరోజు ముందు లేదా వెనుక వెళదాం అన్నా తాము సిద్ధం అని ప్రకటించారు సీఎం రేవంత్ రెడ్డి.

వారిని అవమానిస్తున్నారు..

తనను కలిసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఆ పార్టీ అగ్రనేతలు అవమానిస్తున్నారని సీఎం రేవంత్ అన్నారు. ఇతర పార్టీ ఎమ్మెల్యేలు తమ పార్టీలోకి వచ్చే అంశం తన దృష్టిలో లేదని, ఎవరైనా వచ్చేందుకు రెడీగా ఉంటే.. వారి విషయంలో తమ పార్టీ నిర్ణయం తీసుకుంటుందన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్‌తోపాటు సకాలంలో స్కాలర్ షిప్‌లు

-పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు.. బడ్జెట్‌లో రూ.500 కోట్లు కేటాయింపు
-ఐటీఐ కాలేజీలకు పూర్వవైభవం.. వందశాతం ఉద్యోగాలు వచ్చేలా ప్రణాళికలు

హైదరాబాద్ ఫిబ్రవరి 10 (ఎక్స్ ప్రెస్ న్యూ స్):: 2024-25 సంవత్సరానికిగాను తెలంగాణ ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను శాసనసభలో ప్రవేశపెట్టారు. కీలకమైన విద్యారంగానికి బడ్జెట్‌లో రూ. 21,389 కోట్లు కేటాయించారు. ఈ క్రమంలో మంత్రి మాట్లాడుతూ.. " ఫీజు రీయింబర్స్‌మెంట్‌తోపాటు స్కాలర్ షిప్‌లను సకాలంలో అందజేస్తాం. తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేస్తాం. అందుకోసం బడ్జెట్‌లో రూ.500 కోట్లు కేటాయిస్తున్నాం. ఐటీఐ కాలేజీలకు పూర్వవైభవం తీసుకొస్తాం. వందశాతం ఉద్యోగాలు వచ్చేలా ప్రణాళికలు చేస్తున్నాం. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసే ఆలోచనలో సర్కార్ ఉంది. అందుకోసం గుజరాత్, ఢిల్లీ, ఒడిశా రాష్ట్రాల్లో అధ్యయనానికి అధికారుల బృందం వెళ్లనుంది. ఓయూతోపాటు రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల్లో మౌలిక సదుపాయాలకు రూ.500 కోట్లు కేటాయిస్తున్నాం.'' అని తెలిపారు.విద్యుత్ రంగం గురించి మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులకు 24 గంటలపాటు కరెంట్ అందించనున్నట్లు చెప్పారు. గృహ జ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ ఇస్తామని తెలిపారు. ఇందుకోసం రూ.2,418 కోట్లు కేటాయిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో ట్రాన్స్‌కో, డిస్కమ్‌లకు రూ.16,825 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. అలాగే ఈ ఈ బడ్జెట్‌లో గృహనిర్మాణ శాఖకు రూ.7,740 కోట్లు కేటాయించినట్టు తెలిపారు. గత సర్కార్ పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లను ఇస్తామని చెప్పి మోసం చేసిందని, కాంగ్రెస్ సర్కార్ ఆరు గ్యారంటీల్లో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేయనున్నట్టు పేర్కొన్నారు. ఇళ్లు లేనివారికి ఇల్లు, స్థలం ఉంటే ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల సాయం చేయనున్నట్టు చెప్పారు. ఇందుకోసం కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చి ఇవ్వబోతున్నామని తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున ఇస్తామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

ఉచిత బస్సు పథకానికి మరో వెయ్యి బస్సులు అందుబాటులోకి తెస్తాం -రేవంత్ రెడ్డి



హైదరాబాద్, ఫిబ్రవరి 10: మేడారం జాతరకు వెళ్లే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు సీఎం రేవంత్ రెడ్డి. కొత్తగా 100 బస్సులను నేడు సీఎం ప్రారంభించారు.. . ఈ సందర్భంగామాట్లాడుతూ. కొత్తగా ప్రారంభించిన బస్సులను మేడారంకు కూడా నడపనున్నట్లు ఆయన చెప్పారు. మరోవైపు.. పెరిగిన మహిళా ప్రయాణికుల సంఖ్యకు అనుగుణంగా మరో 1000 బస్సులు కొంటామని చెప్పారు. మహాలక్ష్మి స్కీమ్ పెట్టాలని మేనిఫెస్టోలో పెట్టాం.. ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ఈ పథకం అమలు చేశామన్నారు. 15 కోట్ల 27 లక్షల మంది మహిళలు ఆర్టీసీలో ఉచితంగా ప్రయాణం చేశారని తెలిపారు.

తెలంగాణ ఉద్యమంలో ఆర్టీసీ పాత్ర ఎవరు మర్చిపోరని.. ఉద్యమంలో కార్మికులు సైతం ముందుండి నడిపించారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కొత్త రాష్ట్రం ఏర్పడి ఇప్పుడు మీ ఆధ్వర్యంలో కొత్త బస్సులు ప్రారంభించుకుంటున్నామని అన్నారు. గత ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులను విస్మరించిందని పేర్కొన్నారు. ఎంతో మంది ఆర్టీసీ కార్మికులు ప్రాణ త్యాగం చేశారు.. అయినా గత ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు. మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిజమైన అంకెలతో ఈ ఏడాది బడ్జెట్ ప్రవేశ పెట్టిందని సీఎం తెలిపారు. ఈసారి రవాణా శాఖకి బడ్జెట్ లో వాస్తవిక అవసరాల మేరకు బడ్జెట్ తగ్గినా మంచి బడ్జెట్ ప్రవేశపెట్టారని రేవంత్ రెడ్డి చెప్పారు.

ఈ శతాబ్దంలోనే మానవజాతి అతిపెద్ద సంక్షోభాన్ని ఎదుర్కొన్నది : ప్రధాని నరేంద్ర మోదీ



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10: మానవజాతి ఈ శతాబ్దంలోనే అతిపెద్ద సంక్షోభాన్ని ఎదుర్కొన్నదని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల చివరిరోజున ప్రధాని లోక్‌సభలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్ల దేశంలో సంస్కరణలు, పనితీరు, పరివర్తనతో సాగాయన్నారు.

సంస్కరణలు తీసుకురావడం, పనులు చేయడం, కళ్ల ముందు మార్పు రావడం చాలా అరుదు అన్నారు. 17వ లోక్‌సభకు అవసరమైన ఆశీర్వాదాలను దేశం కొనసాగిస్తుందని తాను విశ్వసిస్తున్నానన్నారు. గతంలో లోక్‌సభ స్పీకర్‌గా వ్యవహరించిన సుమిత్రా మహాజన్ పలు సందర్భాల్లో సరదాగా మాట్లాడే వారని.. ప్రస్తుత స్పీకర్ ఓం బిర్లా ముఖం ఎప్పుడూ నవ్వుతూ కనిపిస్తుందన్నారు.

అనేక సందర్భాల్లో స్పీకర్ సభను స్ఫూర్తివంతంగా నడిపించారన్నారు. ఓపికగా, విజ్ఞతతో సభను నడిపించారని.. అందుకు రుణపడి ఉంటానన్నారు. ప్రధాని మోదీ ఐదేళ్లలో మానవ జాతి ఈ శతాబ్దంలోనే అతిపెద్ద సంక్షోభాన్ని ఎదుర్కొందన్న ఆయన.. ఎవరు బతుకుతారు.. ఎవరు బతకగలరు.. ఎవరైనా ఎవరినైనా కాపాడగలరో లేదో.. అనే పరిస్థితి ఎదురైందంటూ కరోనా పరిస్థితులను గుర్తు చేశారు.

అలాంటి పరిస్థితుల్లో సభకు రావడం కూడా రిస్క్‌తో పని అన్న ప్రధాని.. ఆ సమయంలోనూ సభా కార్యక్రమాలను నిర్వహించారంటూ ప్రశంసించారు. కొవిడ్ సమయంలో ఎంపీ ఫండ్స్‌ను విడిచిపెట్టే ప్రతిపాదన వచ్చిన సమయంలో ఏకగ్రీవంగా మద్దతు తెలిపారంటూ కృతజ్ఞతలు తెలిపారు.

దేశ ప్రజలకు సానుకూల సందేశం ఇవ్వాలని, సమాజానికి విశ్వాసం కల్పించేందుకు ఎంపీలు తమ జీతాలను 30శాతం తగ్గించాలని నిర్ణయించారన్నారు. కొత్త పార్లమెంటు భవనం కావాలని అందరూ చర్చించుకున్నారని.. కానీ మీ నాయకత్వమే ఈ పనిని ముందుకు తీసుకెళ్లిందన్న ఆయన.. దాని ఫలితమే నేడు దేశానికి కొత్త పార్లమెంటు భవనం వచ్చిందన్నారు. పార్లమెంటు కొత్త భవనంలో సెంగోల్‌ను వారసత్వ సంపదగా నిలిపేందుకు, స్వాతంత్ర్య తొలి క్షణాన్ని సజీవంగా ఉంచేందుకు కృషి చేశారన్నారు. ఇది భారతదేశం రాబోయే తరాలను స్వాతంత్ర్యం తొలినాటి క్షణాలతో ఎల్లప్పుడూ అనుబంధంగా ఉంచుతుందన్నారు.

ఇది దేశాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు స్ఫూర్తినిస్తుందన్నారు. అందరి ఉమ్మడి కృషితో 17వ లోక్‌సభలో 97శాతం పని జరిగిందని.. ఇది స్వతహాగా సంతోషించదగ్గ విషయమన్నారు. ఏడు సెషన్లు 100 శాతం కంటే ఎక్కువ ఉత్పాదకతను కలిగి ఉన్నాయని.. రాత్రంతా మేల్కొని కూర్చుని ప్రతి ఎంపీ అభిప్రాయాలను ప్రభుత్వం దృష్టిలో ఉంచుకునే ప్రయత్నం చేశారన్నారు.

ఇంతటి విజయం సాధించిన ఎంపీలందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. తొలి సెషన్‌లో ఉభయ సభల్లో 30బిల్లులు ఆమోదం పొందాయని.. ఇది రికార్డు అన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తి చేసుకున్న సంబురాలు చేసుకునే అవకాశం రావడం మనందరి అదృష్టమన్నారు.

దేశవ్యాప్త సమ్మె గ్రామీణ పట్టణ బంధు జయప్రదం చేయాలి

-ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు

కరీంనగర్, ఫిబ్రవరి 10: (నేటినిజం ప్రతినిధి) మార్చి 10వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మె గ్రామీణ పట్టణ బంధు జయప్రదం చేయాలని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు శనివారం సమ్మె నోటీసు విడుదల చేశారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు కోట్లుగా కుదించి, కార్మిక ఒక సంస్థలను పెట్టుబడిదారీ వ్యవస్థకు కట్టుబడతా ఉన్నారని అన్నారు. దేవస్థానంలో పనిచేస్తున్న సానిటేషన్ పారిశుద్ధ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, దేవస్థానం పర్మినెంట్ పెట్టుకోవాలని, సురక్ష కాంట్రాక్టు రద్దు చేయాలని అన్నారు. సురక్ష కాంట్రాక్టు దేవస్థానం 22 వేల వేతనం ఇస్తూ కార్మికులకు పిఎఫ్ సౌకర్యం కూడా కల్పిస్తున్న సురక్ష కాంట్రాక్టు కార్మికులకు 13 వేల రూపాయలు ఇచ్చి చేతులు దులుపు కుంటున్నారన్నారు. అదేవిధంగా డైలీ కార్మికులకు దేవస్థానం 500 రూపాయలు ఇస్తే సురక్ష కాంట్రాక్టు 300 రూపాయలు ఇవ్వడం జరుగుతుంది అదనంగా కార్మికుల శ్రమ రోజుకు రెండు వందలు దోసుకుంటున్నారని అదేవిధంగా కార్మికులను పెంచాలని లెటర్ ఇవ్వడం జరిగిందన్నారు. సురక్ష కాంట్రాక్టర్ రద్దుచేసి దేవస్థానం కార్మికులుగా గుర్తించాలని, అదే సీనియార్టీ ఉన్న కార్మికులను పర్మినెంట్ చేయాలని సౌకర్యం కల్పించాలని తెలిపారు.

నిఘా నీడలో పాత బస్‌స్టాండ్: టౌన్ ఏసీపీ

ఖమ్మం, ఫిబ్రవరి 10:(నేటినిజం ప్రతినిధి): నేరాల నియంత్రణకే సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఖమ్మం టౌన్ ఏసీపీ హరికృష్ణ తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు పోలీసు,ఆర్టీసీ అధికారుల సమన్వయంతో ఖమ్మం పాత బస్‌స్టాండులో అవరణలో ఏర్పాటు చేసిన తొమ్మిది సీసీ కెమెరాలను ఆర్టీసీ డిపో మేనేజర్ బి.శ్రీనివాస్ రావు గారితో కలసి టౌన్ ఏసీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పాత బస్‌స్టాండు పరిసరాలలో నేరాలతో పాటు అసాంఘీక కార్యకాలాపాలపై నిఘా పెట్టేందుకు ఆర్టీసీ అధికారులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా నేరాలు జరిగిన సందర్భాలలో పోలీస్ దర్యాప్తుకు, నేరాలకు పాల్పడిన వ్యక్తులను పట్టుకోవడంలోఎంతోగానో దోహదపడుతుందన్నారు. ప్రధానంగా సీసీ కెమెరాలు వుంటే నేరస్థులు దొంగతనాలు చేసేందుకు వెనకడుగు వెస్తారని తెలిపారు. ప్రయాణికులు సైతం తమ బ్యాగ్ లు, విలువైన వస్తువులతో నిర్భయంగా ప్రయాణం చేస్తారని అన్నారు. మాదక ద్రవ్యాలు, గంజాయిని అరికట్టడానికి పోలీసు శాఖ ఆధ్వర్యంలో నగరంలో నిరంతరం నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిఐ ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

నేడు ఆల్ఫోర్స్ ఇ - టెక్నో స్కూల్లో ఒకినావా కరాటే పోటీలు

కరీంనగర్, ఫిబ్రవరి 10: (నేటినిజం ప్రతినిధి) కరీంనగర్ పట్టణ కేంద్రంలోని స్థానిక ఆల్ఫోర్స్ ఇ - టెక్నో స్కూల్లో నేడు ఆదివారం ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ యొక్క ఇంటర్ స్టేట్ కరాటే చాంపియన్ షిప్ పోటీలు నిర్వహించనున్నట్లు ఒకినావా కరాటే సంస్థల అధినేత కె వసంత్ కుమార్ తెలిపారు. ఈ మేరకు కరాటే పోటీలకు సంబంధించిన బ్రోచర్ను స్థానిక కరీంనగర్ టౌన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ జి నరేందర్ చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ పోటీలకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి అయినట్లు ఛీఫ్ ఆర్గనైజర్ కె వసంత్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమికి చెందిన ఇన్స్ట్రక్టర్లు కె సుమంత్ కుమార్, బి ప్రవీణ్, రాజశేఖర్, రాకేశ్ రెడ్డి, రిషికుమార్, శరత్, సందీప్ లు పాల్గొన్నట్లు తెలిపారు. ఈ పోటీలలో సుమారు 800 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనునట్లు, దీనికి సంబంధించిన ఏర్పాట్లు పూర్తి అయినట్లు కె వసంత్ కుమార్ పేర్కొన్నారు.

రాష్ట్ర బడ్జెట్ తో ప్రజలకు న్యాయం జరిగింది

- కాంగ్రెస్ నేత మల్లిబాబు యాదవ్

ఖమ్మం, ఫిబ్రవరి 10:(నేటినిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క శనివారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ తో పేద, మధ్య తరగతికి కుటుంబాలకు న్యాయం జరిగిందని కాంగ్రెస్ నేత మేకల మల్లిబాబు యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు కట్టుబడి ఆరు గ్యారెంటీల అమలుకు 53,196 కోట్లు కేటాయించడం పేద, మధ్యతరగతి కుటుంబాల్లో సంతోషాన్ని నింపుతుందన్నారు. అలాగే సాగునీటి రంగానికి, 28,024 కోట్లు, దళితుల సంక్షేమానికి 21 వేల 874 కోట్ల కేటాయించడంపై ఆనందం వ్యక్తం చేశారు.

నేటి కందం- నేటికి అందం

పరపాలన నెదిరించుచు
తిరుగన్నది లేనిగతిన దేశము నెల్లన్
సరియగు పథమున నడుపగ
"హరిజన్"పత్రికను మహితు డారంభించెన్

(11-2-1933 గాంధీజీ హరిజన్ పత్రికను ప్రారంభించినరోజు)

-రాధశ్రీ
సెల్:9494481210

ఆహ్వానం

కందుకూరి అంజయ్య

కదలిక

సాహిత్య వ్యాసాలు

పుస్తక ఆవిష్కరణ సభ

11 ఫిబ్రవరి '2024 ఆదివారం ఉదయం 10 గంటలకు
వేదిక : ఫిలిమ్ భవన్, కరీంనగర్

సభాధ్యక్షులు : సీవీ కుమార్, కవి, రచయిత
ముఖ్య అతిథి : నందిని సిధారెడ్డి, తెలంగాణ సాహిత్య అకాడమి పూర్వ అధ్యక్షులు
కృతి స్వీకర్త : నలిమెల భాస్కర్, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత
ఆత్మీయ అతిథులు : గాజోజు నాగభూషణం, కవి-గాయకులు
: బూర్ల వెంకటేశ్వర్లు, తెలుగు సహాచార్యులు
: దేవి యాదగిరి, కథారచయిత-కవి
: ఆర్. వేంకటేశ్వర్రావు, సామాజిక వేత్త
పుస్తక పరిచయం : పుప్పాల శ్రీరాం , కవి-విమర్శకులు
సమన్వయం : దామరకుంట శంకరయ్య-గసికంటి సంజీవ్

అంబేద్కర్, పూలే, పెరియార్ అధ్యయన వేదిక-కరీంనగర్
తెలంగాణ రచయితల వేదిక - కరీంనగర్
జనవిజ్ఞాన వేదిక-కరీంనగర్.

ఐఐటి కోచింగ్ సెంటర్లు బలవన్మరణాలకు కారణం అవుతున్నాయా?.!

"అమ్మ నాన్న నాకు ఐఐటి జెఈఈ పరీక్షలు రాయడం ఇష్టం లేదు. నేను ఓడి పోయాను. నేను ఒక వైఫల్యం చెందిన కూతురును. నన్ను క్షమించండి. నేను ఆత్మహత్య చేసుకుంటున్నాను. నన్ను క్షమించండి. నాకు మరో మార్గం కనిపించడం లేదు" అంటూ 18 ఏళ్ల విద్యార్థిని జనవరి 2024లో కోటా, రాజస్థాన్ ఐఐటి కోచింగ్ సెంటర్ నుంచి ఉత్తరం రాసి ఆత్మహత్య చేసుకున్న వార్త మనందరినీ కలిచి వేస్తున్నది. మన పిల్లలు మనం కోరుకున్న చదువులు చదవాలా, వారు ఇష్టపడుతున్న కోర్సులు చేయాలా అనే ప్రశ్నకు సమాధానం తల్లితండ్రులే ఇవ్వాలి. మన పిల్లలు ఉన్నత చదువులు చదివి ఆకర్షణీయ ఉద్యోగాల్లో స్థిరపడాలనే కోరిక ఉండడం సహజం. ఈ క్రమంలో పిల్లల ఇష్టాయిష్టాలు తెలుసుకోవడం అవసరం లేదా ?

ఇంజనీరింగ్, మెడికల్ కోర్సులకు గిరాకీ:

నేటి డిజిటల్ యుగంలో ఉన్నత చదువులు అంటే ఇంజనీరింగ్, మెడిసిన్ మాత్రమే అనుకుంటున్నాం. ఇంజనీరింగ్ చేయాలంటే ఐఐటీ/ఎన్ఐటీ/బిట్స్ పిలానీ లాంటి సంస్థలు గుర్తుకు వస్తున్నాయి. మెడిసిన్ అంటే అత్యున్నత ఏఐఐఎంఎస్/ఉస్మానియా లాంటి మెడికల్ కాలేజీలు మాత్రమే అనుకుంటున్నాం. దేశంలోనే 24 ఐఐటీల్లో ఉన్న 17,385 సీట్లు, 7,746 ఎన్ఐటీ సీట్లకు 9.3 లక్షల మంది ప్రవేశ పరీక్షకు దరాఖాస్తు చేసుకొని రాస్తున్నారు. ప్రతి ఒక్క ఐఐటీ సీటుకు సగటున 50 మందికి పైగా విద్యార్థులు పోటీ పడుతున్నారు. ఓపెన్ కేటగిరీలో ఉన్న విద్యార్థులకు పోటీ అనేక రెట్లు ఎక్కువగా ఉంటున్నది. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు అపరిమితమైన పోటీ/ఒత్తిడికి లోనవుతున్నారు. తల్లితండ్రులను కాదనలేక, ఇష్టం లేని చదువులు చదవలేక, సీటు పొందగల సామర్థ్యం కొరవడి మానసికంగా నలిగిపోతూ, చివరకు ఆత్మహత్యల బారిన పడుతున్నారు. నేడు 15 – 20 ఏండ్ల లోపు యువత మరణాలకు మూడవ ప్రధాన కారణంగా ఆత్మహత్యలు నిలుస్తున్నాయి.

కోర్సుల ఎంపికలో యువతకు స్వేచ్ఛను ఇస్తున్నామా !

మన పిల్లల భవిష్యత్తు జీవితం వడ్డించినా విస్తరణ కాదు. పోరాడడం అనివార్యం. గెలవడం అవసరం. మన భవిష్యత్తును మనమే తీర్చిదిద్దుకోవడానికి ఇష్టంగా కష్టపడడం, స్మార్ట్‌గా ఆలోచించడం తప్పనిసరి. పిల్లలు ఇష్టపడే కోర్సులను ఎంపిక చేసుకోవడానికి వారికి స్వేచ్ఛను ఇస్తున్నామా ? బలవంతంగా మన ఐఐటి ఇంజనీరింగ్/మెడికల్ కోరికలను వారిపై రుద్దుతున్నామా ? ఉజ్వల భవిష్యత్తును ఇవ్వగల కోర్సుల్లో చేరడమా, పిల్లలు ఇష్టపడే కోర్సులు చేయడమా అనే సందిగ్ధంలో నేటి అమ్మనాన్నలు, బంధువులు, పిల్లలు నలిగి పోవడం చూస్తున్నాం. అత్యున్నత స్థాయి ప్రమాణాలు కలిగిన ఐఐటీ పరీక్షల్లో నెగ్గడానికి పిల్లలకు అద్వితీయమైన మేధో మధనం జరగాలి. నేడు మన చుట్టు అపరిమితమైన పోటీతత్వం ఉంటున్నది. ఈ పోటీ వలయంలో విద్యార్థి భవిష్యత్తు నిర్ణేతలుగా తల్లితండ్రులు, ఉపాధ్యాయులు, కోచింగ్ సెంటర్లు, పాఠశాలలు వ్యవహరిస్తున్నాయి. మన పిల్లల అభిప్రాయాలను అడిగే నాథుడే కరువైనాడు. కోచింగ్ సెంటర్లను నియంత్రించే నిర్దిష్టమైన ప్రభుత్వ యంత్రాంగాలు లేవు. డిమాండ్‌ను బట్టి కోచింగ్ సెంటర్లు పుట్టగొడుగుల్లా పుట్టుకువస్తున్నాయి.

కోటా రాజస్థాన్ కోచింగ్ కారాగారాలు:

ఐఐటీ జెఈఈ ప్రవేశ పరీక్షలకు పేరొందిన కోటా రాజస్థాన్ కేంద్రం నేడు అనేక కోచింగ్ కారాగారాల నెలవులుగా వెలుస్తున్నాయి. విద్యార్థుల విషయ పరిజ్ఞానం పరీక్షించి చేర్చుకునే విధానం కరువైంది. సాధారణ విద్యా ప్రమాణాలు కలిగిన విద్యార్థులు కూడా ఐఐటీ సీటు కోసం కోటా సెంటర్లను ఆశ్రయించడం, వైఫల్యం చెందడం, మానసిక ఒత్తిడి ఊబిలో కూరుకు పోవడం, ఆత్మహత్య వరకు ఆలోచించడం సర్వసాధారణం అయ్యింది. విద్యార్థిలో క్రిటికల్ థింకింగ్, సృజనశీల ఆలోచనలు ఉన్నట్లు గమనిస్తున్నామా ? అపరిమిత పోటీని తట్టుకొని గెలవడానికి కావలసిన నైపుణ్య ఆయుధాలను అందిస్తున్నామా ? పిల్లల శక్తిసామర్థ్యాలను తెలుసుకునే ప్రయత్నాలు చేస్తున్నామా ?

మూస పద్ధతి పాఠ్యాంశాల బోధనలు, జ్ఞాపకశక్తిని పరీక్షించే ప్రశ్నాపత్రాలు, బట్టి పట్టి ర్యాంకులు సాధించే దుస్థితులు, సమాచార వితరణ ఆధార బోధనలు లాంటివి పాటిస్తున్న విద్యాసంస్థలు డిజిటల్ యుగపు క్రియేటివ్, క్రిటికల్ థింకింగ్, అనలిటికల్ స్కిల్స్, అత్యాధునిక సాంకేతిక నైపుణ్యాలు కలిగిన యువతను తయారు చేయవలసిన అవసరాన్ని గుర్తించవలసిన సమయం ఆసన్నమైంది. ఆత్మహత్యలు వద్దు, ఆసక్తిగల కోర్సులే ముద్దు అని తెలుసుకొని ఉన్నత విద్యలో రాణించి తమ ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని విద్యాధికులు సూచిస్తున్నారు.

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి,
99497 00037

'వివిధ్ తా కా అమృత్ మహోత్సవ్' ను ప్రారంభించిన భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:' వివిధ్ తా కా అమృత్ మహోత్సవ్' ను భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము రాష్ట్రపతి భవన్ లో ప్రారంభించారు. సాంస్కృతిక మంత్రిత్వ శాఖ సహకారంతో ఈశాన్య ప్రాంత అభివృద్ధి మంత్రిత్వ శాఖ నిర్వహిస్తున్న 'వివిధ్ తా కా అమృత్ మహోత్సవ్' 2024 ఫిబ్రవరి 8 నుంచి 11వ తేదీ వరకు జరుగుతుంది. ప్రారంభ కార్యక్రమంలో ఈశాన్య ప్రాంత అభివృద్ధి శాఖ మంత్రి శ్రీ జి.కిషన్ రెడ్డి పాల్గొన్నారు. ఈశాన్య భారతదేశ విభిన్న సాంస్కృతిక వారసత్వం ప్రదర్శన వేదుకతో 'వివిధ్ తా కా అమృత్ మహోత్సవ్'ప్రారంభమైంది. ఈశాన్య భారతదేశ సంస్కృతికి, చరిత్రను ప్రతిబింబించే విధంగా జరిగిన కార్యక్రమం ఆహుతులను విశేషంగా ఆకట్టుకుంది.

ఈ సందర్భంగా కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఈశాన్య రాష్ట్రాలకు నిరంతరం సహకారం, ప్రోత్సాహం అందిస్తున్న రాష్ట్రపతికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాని నాయకత్వంలో 2014 నుంచి ఈశాన్య ప్రాంతానికి జాతీయ ప్రాధాన్యత, గుర్తింపు లభిస్తున్నాయని అన్నారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలు, పథకాల వల్ల ఈశాన్య ప్రాంతం గతంలో లేని విధంగా అభివృద్ధి పదంలో పయనిస్తోందని శ్రీ కిషన్ రెడ్డి తెలిపారు. రోడ్డు, రైలు, వాయు, జల మార్గాల ద్వారా భౌతిక రవాణా సౌకర్యాలు, రాజకీయ సాంస్కృతిక, భావోద్వేగసంబంధాలు మెరుగుపడడం వల్ల ఈశాన్య రాష్ట్రాలు దేశ ప్రధాన స్రవంతిలో భాగంగా మారాయని శ్రీ కిషన్ రెడ్డి పేర్కొన్నారు.సుసంపన్న వారసత్వం ఈశాన్య రాష్ట్రాల ప్రజలకు వరమని మంత్రి అన్నారు.ఈశాన్య ప్రాంత పూర్తి సామర్థ్యాన్ని వెలికితీసేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు.

కార్యక్రమంలో ప్రసంగించిన కేంద్ర భూ శాస్త్ర శాఖ శ్రీ కిరణ్ రిజిజు గత పదేళ్లలో ఈశాన్య ప్రాంతం పూర్తిగా మారిపోయింది అని అన్నారు. , ఈ ప్రాంత ప్రజల ఆశలు, ఆకాంక్షలు పెరిగాయని ఆయన పేర్కొన్నారు.

ఈశాన్య ప్రాంతంలో ఉన్న ఎనిమిది రాష్ట్రాలకు చెందిన గవర్నర్లు, ముఖ్యమంత్రులు కార్యక్రమానికి హాజరయ్యారు.

మహోత్సవ్ లో 320కి పైగా స్టాల్స్ ఏర్పాటు చేశారు. సాంస్కృతికంగా సంపన్నమైన ఎనిమిది రాష్ట్రాల ప్రత్యేకమైన హస్తకళలు, చేనేత,వ్యవసాయ ఉత్పత్తులను ప్రదర్శించే విధంగా స్టాల్స్ ఏర్పాటు అయ్యాయి. అద్భుతమైన హస్తకళా ఉత్పత్తులు, హస్తకళలు, సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులు వంటి వాటిని చూసి ఈశాన్య భారతదేశం గొప్పదనాన్ని సందర్శకులకు తెలియజేసే విధంగా 'వివిధ్ తా కా అమృత్ మహోత్సవ్' లో ఏర్పాట్లు చేశారు.

అదనంగా, ఈశాన్య ప్రాంతానికి చెందిన జిఐ ఉత్పత్తులతో అద్భుతమైన జియోగ్రాఫికల్ ఇండికేషన్ (జిఐ) పెవిలియన్ ఏర్పాటు అయ్యింది. అంతర్జాతీయంగా ప్రసిద్ధి చెందిన అస్సాం కి చెందిన ముగా సిల్క్, అందమైన మణిపూర్ వాంగ్కీ ఫీ., అరుణాచల్ ప్రదేశ్ చేనేత కార్పెట్లు, త్రిపుర లో మాత్రమే లభించే రుచికరమైన రాణి పైనాపిల్ తో సహా ఈశాన్య అష్టలక్ష్మి రాష్ట్రాలకు చెందిన 25కి పైగా వస్త్ర, హస్తకళ, వ్యవసాయ జిఐ ఉత్పత్తులను పెవిలియన్ లో ప్రదర్శిస్తున్నారు.

మజులి ముఖ ఆకృతుల తయారీ, బుట్టలు అల్లడం, తామర పువ్వు కాడ నుంచి పట్టు తీయడం లాంటి అంశాలపై 25కి పైగా ప్రాంతాల్లో ప్రత్యక్ష ప్రదర్శనలు ఏర్పాటు చేసి ఈశాన్య రాష్ట్రాల సాంప్రదాయ హస్తకళా నైపుణ్యాలు ప్రదర్శిస్తారు. ఆభరణాలు శుద్ధి చేయడంలో ఉన్న నైపుణ్యాన్ని, నైపుణ్యాన్ని ప్రత్యక్షంగా వీక్షించే అరుదైన అవకాశం హాజరైన వారికి లభించింది.

భారత రాష్ట్రపతి శ్రీమతి ముర్ము తో సహా ఇతర ప్రముఖులు అష్టలక్ష్మి రంగోలి, ఫ్యూజన్ సాంస్కృతిక ప్రదర్శనలు వీక్షించారు. మొదటి రోజు ఎనిమిది రాష్ట్రాలకు చెందిన కళాకారులు సంప్రదాయం తో సహా అద్భుతమైన ప్రదర్శనలు ఇచ్చారు.

అంతేకాకుండా, ఈశాన్య భారతదేశానికి చెందిన వంటకాలు 'వివిధ్ తా కా అమృత్ మహోత్సవ్' లో ఆహార ప్రియులకు లభిస్తాయి.

'వివిధ్ తా కా అమృత్ మహోత్సవ్' లో పిల్లలు, యువత కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసి ఈశాన్య భారతదేశ చారిత్రక సాంస్కృతిక గొప్పతనం వివరించడానికి ఏర్పాట్లు జరిగాయి. జోన్ శక్తి మరియు ఉత్సాహంతో కంపించడం కనిపించింది.

కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు, ఆహ్వానితులకు సాంస్కృతిక మంత్రిత్వ శాఖకు ఈశాన్య ప్రాంత అభివృద్ధి మంత్రిత్వ శాఖ కృతజ్ఞతలు తెలిపింది. భిన్నత్వంలో ఏకత్వం ప్రదర్శించే విధంగా 'వివిధ్ తా కా అమృత్ మహోత్సవ్' ఏర్పాటు అయ్యింది. ఈశాన్య రాష్ట్రాలకు తగిన గుర్తింపు గౌరవం లభించే విధంగా జరుగుతున్న ప్రయత్నాలకు 'వివిధ్ తా కా అమృత్ మహోత్సవ్' సహకరిస్తుంది.

రాబోయే నాలుగు రోజులు ఎక్కువ మంది సందర్శకులు 'వివిధ్ తా కా అమృత్ మహోత్సవ్' ను సందర్శిస్తారని అంచనా వేస్తున్నారు.

భారతీయ రైల్వేలు అంతటా 6 బహుళ ట్రాకింగ్ ప్రాజెక్టులకు క్యాబినెట్ ఆమోదం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ రైల్వే మంత్రిత్వ శాఖ ఆరు ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. కేంద్ర ప్రభుత్వం నుండి 100% నిధులతో మొత్తం అంచనా వ్యయం రూ.12,343 కోట్లు (సుమారు). ఇవి బహుళ-ట్రాకింగ్ కార్యకలాపాలను సులభతరం చేస్తాయి. రద్దీని తగ్గిస్తాయి, భారతీయ రైల్వేలలో అత్యంత రద్దీగా ఉండే విభాగాలలో చాలా అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధిని అందిస్తాయి. ఈ ప్రాజెక్టులు వారి ఉపాధి/స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించే ప్రాంతంలో సమగ్ర అభివృద్ధి ద్వారా "ఆత్మనిర్భర్"గా మార్చే నూతన భారతదేశం గురించి గౌరవనీయులైన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విజన్‌కు అనుగుణంగా ఉన్నాయి.

6 రాష్ట్రాల్లోని 18 జిల్లాలు అంటే..., రాజస్థాన్, అస్సాం, తెలంగాణ, గుజరాత్, ఆంధ్రప్రదేశ్, నాగాలాండ్‌లను కవర్ చేసే ఆరు ప్రాజెక్టులు భారతీయ రైల్వేల ప్రస్తుత నెట్‌వర్క్‌ను 1020 కిలోమీటర్ల మేర పెంచుతాయి. రాష్ట్రాల ప్రజలకు సుమారు మూడు కోట్ల పనిదినాల ఉపాధిని అందిస్తుంది.

బహుళ-మోడల్ కనెక్టివిటీ కోసం పీఎం-గతి శక్తి నేషనల్ మాస్టర్ ప్లాన్ ఫలితంగా ఈ ప్రాజెక్ట్‌లు సమీకృత ప్రణాళిక ద్వారా సాధ్యమయ్యాయి. ప్రజలు, వస్తువులు మరియు సేవల కదలికలకు నిరంతరాయ కనెక్టివిటీని అందిస్తాయి.

ఇవి ఆహార ధాన్యాలు, ఆహార వస్తువులు, ఎరువులు, బొగ్గు, సిమెంట్, ఇనుము, ఉక్కు, ఫ్లై-యాష్, క్లింకర్, లైమ్‌స్టోన్, పిఓఎల్, కంటైనర్ మొదలైన వస్తువుల రవాణాకు అవసరమైన మార్గాలు. సామర్థ్యం పెంపుదల పనుల వల్ల అదనపు సరుకు రవాణా జరుగుతుంది. పరిమాణం 87 ఎంటిపిఏ (సంవత్సరానికి మిలియన్ టన్నులు). రైల్వేలు పర్యావరణ అనుకూలమైనవి, ఇంధన సమర్థవంతమైన రవాణా విధానం, వాతావరణ లక్ష్యాలను సాధించడంలో, దేశం లాజిస్టిక్స్ వ్యయాన్ని తగ్గించడంలో, చమురు దిగుమతి, తక్కువ బొగ్గు పులుసు ఉద్గారాలను తగ్గించడంలో సహాయపడతాయి.

హరీశ్‌రావు .. అగ్గిపెట్టె ముచ్చట...

హైదరాబాద్ ఫిబ్రవరి 10 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: శాసనసభలో పదేపదే బీఆర్ఎస్ నాయకత్వాన్ని విమర్శించిన సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. రేవంత్ ఏదైనా మాట్లాడితే.. అగ్గిపెట్టె ముచ్చట తీసుకువస్తారు. అది సరికాదని హరీశ్‌రావు అన్నారు. శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడారు.ఏదన్నా మాట్లాడితే.. అగ్గిపెట్టె ముచ్చట తీసుకువస్తారు సీఎం. నాడు అమరవీరులకు కాంగ్రెస్ నాయకులు శ్రద్ధాంజలి ఘటించలేదు. అమరవీరుల కుటుంబాలను పరామర్శించలేదు. కాంగ్రెసోళ్లు అమరవీరుల పాడే మోసినోళ్లు కాదు. తుపాకులతో ఉద్యమకారులను బెదిరించిన మీకు తెలంగాణ పోరాటం, అమరవీరులకు గురించి తెలుస్తదని అనుకోను. ఇక అరిగిపోయిన గ్రామఫోన్ రికార్డు లాగా ఈ అగ్గిపెట్టె ముచ్చట మాట్లాడటం బంద్ చేయండి. తమను కించపరిచి, రాజకీయంగా విమర్శిస్తాం అనుకుంటే.. అది మీ రాజకీయ విజ్ఞతకే వదిలేస్తున్నాను అని హరీశ్‌రావు అన్నారు.ఎస్ఎల్‌బీసీ విషయంలో సభను తప్పుదోవ పట్టించారు సీఎం రేవంత్ రెడ్డి. పదేండ్లలో కిలోమీటర్ తవ్వారు అని మొన్న ప్రెస్‌మీట్‌లో రేవంత్ చెప్పారు. ఈ పదేండ్లలో కిలోమీటరున్నర తవ్వారు అని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 11 కిలోమీటర్లు తవ్వినట్లు హరీశ్‌రావు గుర్తు చేశారు. దీన్ని సీఎం కరెక్షన్ చేసుకోవాలి. ఇంకోసారి మాట్లాడేప్పుడు అవగాహనతో మాట్లాడాలని రేవంత్‌కు హరీశ్‌రావు సూచించారు.నాగార్జున సాగర్ విషయంలో కూడా సీఎం సభను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని హరీశ్‌రావు పేర్కొన్నారు. శ్రీశైలం ఏపీ ప్రభుత్వం కంట్రోల్‌లో, నాగార్జున సాగర్‌ను తెలంగాణ ప్రభుత్వం కంట్రోల్‌లో ఇచ్చారు. ఎన్నికలు జరిగే సమయంలో సాగర్‌ను ఏపీ కంట్రోల్‌లోకి తీసుకుంది. రెండు నెలలు గడుస్తున్నప్పటికీ సీఆర్పీఎఫ్ భద్రతలో సాగర్ ఉంది. శ్రీశైలం కూడా ఏపీ హయాంలో ఉంది. సాగర్‌ను తెలంగాణ ఆధీనంలోకి తీసుకునేందుకు కృషి చేయాలి. దీనికోసం సహకరించేందుకు సిద్ధంగా ఉన్నామని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

త్వరలోనే ఎన్డీఏలోకి కొత్త మిత్రులు వస్తున్నారు

-ఎకనామిక్ టైమ్స్ సదస్సులో అమిత్ షా ఆసక్తికర వ్యాఖ్యలు

న్యూ ఢిల్లీ ఫిబ్రవరి 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఏపీలో పొత్తులు త్వరలోనే కొలిక్కి వస్తాయని కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెలిపారు. నేడు ఎకనామిక్ టైమ్స్ సదస్సులో అమిత్ షా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు

. ఆంధ్రప్రదేశ్‌లో పొత్తులపై ఇప్పుడే ఏం మాట్లాడలేమన్నారు. అయితే త్వరలోనే ఎన్డీఏలోకి కొత్త మిత్రులు వస్తున్నారని మాత్రం అమిత్ షా తెలిపారు. కుటుంబ పరంగా ఫ్యామిలీ ప్లానింగ్ బావుంటుంది కానీ రాజకీయంగా ఎంత పెద్ద కూటమి ఉంటే అంత మంచిదని భావిస్తున్నామన్నారు.తమ మిత్రులను తావెమ్పుడూ బయటకు పంపించలేదని.. ఆయా రాష్ట్రాల్లో ఉన్న రాజకీయ సమీకరణాలను దృష్టిలో ఉంచుకొని బయటకు వెళ్లి ఉండవచ్చని అమిత్ షా అన్నారు. పంజాబ్‌లో అకాలీదళ్‌తో చర్చలు నడుస్తాయన్నారు. ఇటీవలే టీడీపీ అధినేత ఢిల్లీ వెళ్లొచ్చిన విషయం తెలిసిందే. ఆయన అమిత్ షా నివాసానికి వెళ్లి ఏకాంతంగా భేటీ అయ్యారు. పొత్తులు, సీట్ల పంపకాలపై నిశితంగా చర్చించినట్టు తెలుస్తోంది. హైదరాబాద్ రాగానే జనసేన అధినేత పవన్‌తో సీట్ల కేటాయింపులపై బాబు చర్చించినట్టు సమాచారం. నిన్న టీడీపీ ఎంపీ రామ్మోహన్ నాయుడికి విందు ఇవ్వడంతో పాటు ఇవాళ పొత్తులపై అమిత్ షా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు ఢిల్లీ టూర్ తర్వాత రాజకీయ పరిణామాలు శరవేగంగా మారుతున్నాయి.

అరేబియాదీ అరేబియా మిలిటరీ ఇండస్ట్రీ - అడ్వాన్స్‌డ్ ఎలక్ట్రానిక్స్ కంపెనీ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించిన శ్రీ అజయ్ భట్ సౌదీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:రియాద్‌లో జరిగే వరల్డ్ డిఫెన్స్ షో 2024 కోసం భారత ప్రతినిధి బృందానికి నాయకత్వం వహించిన రక్షణ శాఖ సహాయ మంత్రి శ్రీ అజయ్ భట్, ఫిబ్రవరి 08, 2024న సౌదీ అరేబియా పర్యటనను ముగించారు. రక్షణ శాఖ సహాయ మంత్రి, తన పర్యటన చివరి రోజున, జనరల్ అథారిటీని సందర్శించారు. డిఫెన్స్ డెవలప్‌మెంట్ (జి ఏ డీ డీ) కోసం మరియు దాని గవర్నర్ డాక్టర్ ఫలేహ్ బిన్-అబ్దుల్లా అల్-సులైమాన్‌తో సమావేశమయ్యారు.

ద్వైపాక్షిక రక్షణ సహకార రంగాలు మరియు మరింత సహకారం కోసం మార్గాలపై వారు చర్చించారు. ఆయన జి ఏ డీ డీ గవర్నర్‌ను అనుకూలమైన తేదీలో భారతదేశాన్ని సందర్శించవలసిందిగా ఆహ్వానించారు.

శ్రీ అజయ్ భట్ కింగ్ అబ్దుల్ అజీజ్ సిటీ ఫర్ సైన్స్ అండ్ టెక్నాలజీ (కే ఏ సీ ఎస్ టీ) ని కూడా సందర్శించారు మరియు దాని అధ్యక్షుడు డాక్టర్ మునీర్ ఎమ్ ఎల్దెసౌకిని కలిశారు. ఆయన ప్రయోగశాలలు మరియు ఉత్పత్తి ప్రదేశాలతో సహా కే ఏ సీ ఎస్ టీ ప్రాంగణంలో పర్యటించారు.

ఫిబ్రవరి 07న, రక్షణ శాఖ సహాయ మంత్రి రియాద్‌లోని సౌదీ అరేబియా మిలిటరీ ఇండస్ట్రీ - అడ్వాన్స్‌డ్ ఎలక్ట్రానిక్స్ కంపెనీ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. రక్షణ సంబంధాలను బలోపేతం చేయడం మరియు భవిష్యత్ సహకారంపై ఇరుపక్షాలు అంతర్దృష్టితో కూడిన చర్చల్లో నిమగ్నమయ్యాయి. తరువాత, ఆయన దిరియాలోని యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశం అయిన అల్-తురైఫ్‌ను సందర్శించారు.

రియాద్‌లోని భారత రాయబార కార్యాలయంలో శ్రీ అజయ్ భట్ గౌరవార్థం ఒక సంఘం కార్యక్రమం నిర్వహించింది. సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ, దేశం యొక్క సమగ్ర అభివృద్ధి మరియు అన్ని రంగాలలో మహిళలకు సాధికారత కల్పించడంపై భారత ప్రభుత్వం దృష్టి సారించడం గురించి ఆయన ప్రసంగించారు. రియాద్‌లోని భారతీయ పాఠశాలల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమం కూడా నిర్వహించబడింది, ఇది భారతదేశ వారసత్వ సంపద మరియు సరిహద్దుల అంతటా ఐక్యతా స్ఫూర్తిని ప్రదర్శించింది.

భారత ప్రతినిధి బృందంలో భాగమైన త్రివిధ సేవలకు చెందిన మహిళా అధికారులు – స్క్వాడ్రన్ లీడర్ భవనా కాంత్, కల్నల్ పొనుంగ్ డోమింగ్ మరియు లెఫ్టినెంట్ కమాండర్ అన్ను ప్రకాష్ – రియాద్‌లోని వివిధ సీ బీ ఎస్ ఈ అనుబంధ పాఠశాలల నుండి 700 మంది భారతీయ విద్యార్థులతో సంభాషించారు. భారతీయ సాయుధ దళాలలో మహిళలకు ఉన్న అవకాశాల గురించి తెలుసుకోవడానికి విద్యార్థులు ఆసక్తిగా ఉన్నారు, అలాగే వారి పట్టుదల, అభిరుచి మరియు విజయ గాథలను వింటూ పులకించిపోయారు.

రక్షణ శాఖ సహాయ మంత్రి నేతృత్వంలోని భారత ప్రతినిధి బృందం పర్యటన ద్వైపాక్షిక సంబంధాల స్వాభావిక బలాన్ని పునరుద్ఘాటించింది, సహకారానికి కొత్త మార్గాలను తెరిచింది మరియు సురక్షితమైన మరియు సుసంపన్నమైన భవిష్యత్తు కోసం భాగస్వామ్య సంబంధాలను పటిష్టం చేసింది.

కార్పొరేట్ స్థాయిలో చదువులు.. ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10: గ్రామీణ, పేద విద్యార్థులను భవిష్యత్ గ్లోబల్ సిటిజన్లుగా మార్చేందుకు సీఎం జగన్ పాఠశాల స్థాయి నుండే విద్యార్థులకు కార్పొరేట్ స్కూల్ సౌకర్యాలు కల్పిస్తున్నారని, నేడు చదువుల కార్పొరేట్ స్థాయిలో ఉన్నాయని నిడదవోలు ఎమ్మెల్యే జి.శ్రీనివాస్ నాయుడు అన్నారు. మండలంలోని చివటం, వేలివెన్ను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో శనివారం 8వ తరగతి విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న టాబ్ లను పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిజిటల్ విధానంలో పాఠ్యాంశాలు మరింత సులభ శైలిలో అర్థమయ్యేలా మెరుగైన ఒత్తిడి లేని చదువులు దిశగా, ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో 8వ తరగతిలోకి వచ్చిన తర్వాత ప్రతి విద్యార్థికి, టాబ్ ల పంపిణీతో పాటు, ఇకపై ప్రతి ఏటా బైజూస్ కంటెంట్ తో కూడిన ఉచిత ట్యాబ్ లు పంపిణీ చేస్తూ ఆఫ్ లైన్ లో కూడా పనిచేసే విధ ఓంగా చర్యలు తీసుకుంటున్నారన్నారు.విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగు పరచడానికి జగనన్న అమ్మఒడి, విద్యా దీవెన, వసతి దీవెన, విద్యా కానుక, గోరుముద్ద, పాఠశాలలో నాడు-నేడు, వైయస్సార్ సంపూర్ణ పోషణ కార్యక్రమాల ద్వారా ముఖ్యమంత్రి విద్యార్థుల పట్ల, విద్య పట్ల తనకున్న తపన తెలియజేస్తున్నారని, ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రికి, ఎమ్మెల్యేకి విద్యార్థులు, తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పాలాటి యల్లారీశ్వరి, జెడ్పీటీసీ నందిగం భాస్కర రామయ్య, చివటం పీఏసీఎస్ అధ్యక్షులు కొరారు సత్యనారాయణ, మండల వైసీపీ నాయకులు పాలాటి శరత్ బాబు, విద్యాకమిటీ చైర్మన్లు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, మండల విద్యాశాఖాధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

టీఎస్ లాసెట్ -2024 షెడ్యూల్ విడుదల.. జూన్ 3న రాతపరీక్ష

హైదరాబాద్ ఫిబ్రవరి 910(ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎం వంటి కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే టీఎస్ లాసెట్, పీజీలాసెట్ నోటిఫికేషన్‌కు సంబంధించిన షెడ్యూల్ విడుదలైంది. ఈ నెల 28న నోటిఫికేషన్‌ను విడుదల చేయనున్నట్లు లాసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ బీ విజయలక్ష్మి వెల్లడించారు.మార్చి 1 నుంచి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ ఏప్రిల్ 15. ఆలస్య రుసుంతో మే 25 వరకు దరఖాస్తులను సమర్పించొచ్చు. ఇక జూన్ 3వ తేదీన కంప్యూటర్ బేస్డ్ రాత పరీక్ష నిర్వహించనున్నారు. మూడేండ్ల ఎల్ఎల్‌బీ కోర్సుకు ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, ఐదేండ్ల ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎం కోర్సులకు మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు రాత పరీక్ష నిర్వహించనున్నారు.

సహజీవనం చేస్తోందన్న కారణంతో ఓ మహిళపై దాడి

-వివస్త్రగా చేసి కళ్లల్లో కారం కొట్టిన వైనం

కామారెడ్డి ఫిబ్రవరి 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్);సహజీవనం చేస్తోందన్న కారణంతో ఓ మహిళపై దాడి జరిగిన ఘటన కామారెడ్డి జిల్లా మాచారం మండలంలో జరిగింది. అంతటితో ఆగకుండా మహిళను వివస్త్రగా చేసి కళ్లల్లో కారం కొట్టారు. మండలానికి చెందిన ఓ మహిళ.. రామారెడ్డి మండల కేంద్రానికి చెందిన నరేష్ అనే యువకుడితో సహజీవనం చేస్తోంది. గుట్టుగా సాగుతున్న వీరి వ్యవహారం కొన్నాళ్లకు బయటపడింది. నరేష్ కు పెళ్లి కావడంతో పద్ధతి మార్చుకోవాలని గ్రామపెద్దలు సూచించారు. అయినా వారి ప్రవర్తనలో మార్పు రాలేదు. మరోసారి వారిద్దరూ సహజీవనం చేస్తున్నారనే సమాచారం తెలుసుకున్న నరేష్ భార్య కుటుంబ సభ్యులు కోపంతో ఊగిపోయారు. దుర్భాషలాడుతూ నరేష్ తో పాటు, మహిళపై దాడి చేశారు. అంతటితో ఆగకుండా మహిళను వివస్త్రగా చేశారు. కళ్లల్లో కారం కొట్టి కులం పేరుతో దూషించార

ఆయుష్ మంత్రిత్వ శాఖ మార్గదర్శకత్వంలో ఇన్వెస్ట్ ఇండియా ఆయుష్ స్ట్రాటజిక్ పాలసీ అండ్ ఫెసిలిటేషన్ బ్యూరో 'ఆయుష్ ఫర్ ది వరల్డ్'

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:ఈరోజు ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో ఆయుష్ మంత్రిత్వ శాఖ మార్గదర్శకత్వంలో ఇన్వెస్ట్ ఇండియా ఆయుష్ స్ట్రాటజిక్ పాలసీ అండ్ ఫెసిలిటేషన్ బ్యూరో నిర్వహించిన రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌లో ఆయుష్ ప్రపంచానికి భారతదేశం యొక్క సాఫ్ట్ పవర్‌గా ఆయుష్ ప్రత్యేకమైన స్థానంలో ఉందని ఆయుష్ వాటాదారులు స్పష్టంగా పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఆయుష్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి వైద్య రాజేష్ కోటేచా మాట్లాడుతూ..ఆయుష్ రంగం వృద్ధిపై ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ రంగంలోకి వస్తున్న పారిశ్రామికవేత్తల సంఖ్య పెరుగుతోందని తెలిపారు. ఆయుష్ ఆరోగ్యాన్ని దాటి చికిత్సా ఆరోగ్యానికి విస్తరించడం యొక్క ప్రాముఖ్యతను ఆయన హైలైట్ చేశారు. ఆయుష్ ఉత్పత్తుల భద్రతకు ఫార్మాకోవిజిలెన్స్ వ్యవస్థల అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు.

భారతదేశ గణనీయమైన దేశీయ మార్కెట్‌ను వైద్య రాజేష్ కోటేచా వివరిస్తూ వైద్య విలువ ప్రయాణంపై దృష్టి పెట్టాలని సూచించారు మరియు నిర్దిష్ట రాష్ట్రాల్లో ఆయుష్ విధానాలను రూపొందించడాన్ని ప్రస్తావించారు. ఆయుష్ సెక్టార్‌లో నైపుణ్యం సెట్‌లు, మౌలిక సదుపాయాలు మరియు బృందాల సమృద్ధిని ఆయన హైలైట్ చేశారు, వివిధ పథకాలు మరియు రంగాన్ని ముందుకు నడిపించే కార్యక్రమాల గురించి చర్చించారు. ఆయుష్ ఔషధాల తయారీ కంపెనీలు మరియు న్యూట్రాస్యూటికల్స్ మరియు కాస్మోస్యూటికల్స్ వంటి సబ్ సెక్టార్ల నుండి పరిశ్రమ నాయకులను ఏకం చేయడంలో రౌండ్ టేబుల్ పాత్రను కూడా ఆయన నొక్కి చెప్పారు.

ఆయుష్‌లో విస్తృతమైన పరిశోధన మరియు అభివృద్ధి అవకాశాలను ప్రస్తావిస్తూ, మేధో సంపత్తి హక్కుల (ఐపిఆర్) ప్రక్రియలను సరళీకృతం చేయాలని కార్యదర్శి కోరారు.ఏఐఐఏ డైరెక్టర్ డాక్టర్ తనూజా నేసరి, జిసిటిఎం ఏర్పాటు ద్వారా ప్రపంచవ్యాప్త ఉనికిని మరియు సాంప్రదాయ వైద్య విధానాలలో సాంకేతిక పరివర్తన సామర్థ్యాన్ని నొక్కి చెప్పారు.

ఆయుష్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి వైద్య రాజేష్ కోటేచా, ఇన్వెస్ట్ ఇండియా ఎండి ఎసిఈఓ శ్రీమతి నివృత్తి రాయ్,ఏఐఐఏ డైరెక్టర్ డాక్టర్ తనూజా నేసరి మరియు డీజీ డాక్టర్ రబీనారాయణ్ ఆచార్యతో సహా ఆయుష్ సెక్టార్‌లోని కీలక వ్యక్తులు రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు.సిసిఆర్ఏఎస్ నిపుణుల అభిప్రాయాలను ఆయుష్ వృద్ధి మరియు ప్రపంచ ప్రభావంపై చర్చలను సుసంపన్నం చేశాయి. ఈవెంట్ విభిన్న దృక్కోణాలను పెంపొందిస్తూ డైనమిక్ ప్రేక్షకుల చర్చను సులభతరం చేసింది. ఇన్వెస్ట్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ సురుచి మిట్టర్ కీలకమైన టేకావేలను క్లుప్తీకరించి, ఆయుష్ రంగాన్ని పురోగమించడంలో నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ ప్రభావవంతమైన ముగింపు వ్యాఖ్యలు చేశారు. ఈ కీలక వ్యక్తులు పెట్టుబడి పెట్టగల అవకాశాలను అన్వేషించడంలో మరియు రంగం యొక్క వ్యూహాత్మక ప్రాముఖ్యతను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించారు.

ఇన్వెస్ట్ ఇండియా ఎండీ మరియు సిఈఓ అయిన శ్రీమతి నివృత్తి రాయ్ 'గ్లోకల్': సోర్సింగ్ లోకల్, థింకింగ్ అండ్ సెల్లింగ్ గ్లోబల్ అనే అంశంపై మాట్లాడారు. 'మేక్ ఇన్ ఇండియా' మరియు 'వోకల్ ఫర్ లోకల్' కార్యక్రమాల దృష్టితో భారతదేశం జతకట్టవలసిన అవసరాన్ని ఆమె నొక్కిచెప్పారు. ఆయుష్ రంగం కోసం ఈ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో ఇన్వెస్ట్ ఇండియా యొక్క కృషిని వివరించారు.

ఆయుష్ మంత్రిత్వ శాఖ మార్గదర్శకత్వంలో ఇన్వెస్ట్ ఇండియా యొక్క ఆయుష్ స్ట్రాటజిక్ పాలసీ అండ్ ఫెసిలిటేషన్ బ్యూరో ఈ ఈవెంట్‌ను సులభతరం చేసింది.

ఔషధాల తయారీ, ఎక్స్‌ట్రాక్ట్‌లు/డెరివేటివ్‌లు, న్యూట్రాస్యూటికల్స్, కాస్మోస్యూటికల్స్, వెల్‌నెస్ ఉ సర్వీసెస్ వంటి కీలకమైన ఆయుష్ సబ్ సెక్టార్‌ల నుండి సిఎక్స్ఓలు/నాయకత్వం ఉనికిని రౌండ్‌టేబుల్ చూసింది. అతిపెద్ద విస్తరణ ప్రణాళికలు, ప్రపంచ సరఫరా గొలుసులు మరియు అత్యధిక వాగ్దానం కలిగిన కంపెనీలు దేశీయ/గ్లోబల్ లీడర్‌షిప్ ఈ ఈవెంట్‌ను అలంకరించింది, భారతదేశం మరియు ఆయుష్‌ను గ్లోబల్ హెల్త్ ప్రదర్శిస్తుంది. ఈ ఈవెంట్‌లో విలువ గొలుసు ప్రాతినిధ్యం వహించింది. అగ్రశ్రేణి కంపెనీలు, ముడి పదార్థాల దశ నుండి బి2సి సంస్థల ప్రతినిధులు కార్యక్రమానికి హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో ఆయుష్ పరిశ్రమకు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రముఖులు ఉప రంగాలలో భవిష్యత్తు అవకాశాలు, ఆయుష్ యొక్క ప్రపంచ ప్రాముఖ్యత మరియు ముఖ్యంగా, తమ పెట్టుబడి ప్రాజెక్టులను మరింత లోతుగా మరియు విస్తరించేందుకు ఆయుష్ ఉ ఇన్వెస్ట్ ఇండియా మంత్రిత్వ శాఖతో కలిసి పని చేయాలనే కోరికపై అభిప్రాయాలను మరియు మార్గదర్శకత్వం పొందారు. స్థానికీకరించిన/అధిక-నాణ్యత సరఫరా గొలుసులలో పెట్టుబడులు పెట్టడం, అంతర్జాతీయ డిమాండ్‌ను తీర్చడానికి గ్లోబల్ భాగస్వాములతో సహకరించడం మరియు భవిష్యత్ అవసరాలకు సిద్ధంగా ఉండడానికి రంగం యొక్క మౌలిక సదుపాయాలు ఉ మానవశక్తిలో ప్రపంచ పెట్టుబడిని కోరడం వంటి వాటిపై దృష్టి పెట్టారు. 'మేక్ ఇన్ ఇండియా' మరియు 'స్థానికులకు వోకల్'గా ఉండాలనే గౌరవ ప్రధానమంత్రి నిర్దేశానికి అనుగుణంగా ఆయుష్ ప్రపంచానికి భారతదేశం యొక్క శక్తిగా ప్రత్యేక స్థానం పొందింది.

రౌండ్ టేబుల్ వివిధ పెట్టుబడి పెట్టగల అవకాశాలు ఉ థీమ్‌లు, దేశీయ ఉ ప్రపంచ నిబంధనలు, అవగాహన, నమ్మకం ఉ సాక్ష్యం ఆమోదయోగ్యత, అలాగే మెరుగైన గ్లోబల్ మార్కెట్ విస్తరణ ఉ యాక్సెస్‌ను అన్వేషించింది. ఈ కార్యక్రమం అర్థవంతమైన చర్చలను సులభతరం చేసింది. ఉత్తమ అభ్యాసాలను పంచుకుంది మరియు గ్లోబల్ పెట్టుబడులకు మార్గం సుగమం చేయడం ద్వారా భారతదేశంలో ఆయుష్‌ను బలోపేతం చేయడానికి మరియు అభివృద్ధి చేయడానికి భారతీయ సరఫరా వైపు బలాలతో గ్లోబల్ డిమాండ్ సైడ్ థీమ్‌లను సరిపోల్చింది.

ప్రస్తుతం 61 దేశాలు, ఐదు బహుపాక్షిక సంస్థలతో అంతరిక్ష సహకార పత్రాలపై సంతకాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10: మొత్తం 61 దేశాలతో, ఐదు బహుపాక్షిక సంస్థలతో అంతరిక్ష సహకార పత్రాలపై సంతకాలు చేసినట్టు ప్రభుత్వం గురువారం తెలిపింది.

రాజ్యసభలో ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో ఈ సహకారం ప్రధానంగా శాటిలైట్ రిమోట్ సెన్సింగ్, శాటిలైట్ నావిగేషన్, శాటిలైట్ కమ్యూనికేషన్, అంతరిక్ష శాస్త్రం, గ్రహాన్వేషణ, సామర్థ్య నిర్మాణానికి సంబంధించినవని, కేంద్ర శాస్త్ర ఉ సాంకేతిక శాఖ (ఇండిపెండెంట్ ఛార్జి) సహాయ మంత్రి, పిఎంఒ, సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పింఛన్లు, అణు ఇంధనం, అంతరిక్ష శాఖల సహాయ మంత్రి డా. జితేంద్ర సింగ్ వివరించారు.

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) ఇప్పటికే యుఎస్ఎ (నాసా) అంతరిక్ష సంస్థతో కలిసి సంయుక్త ఉపగ్రహ మిషన్‌ను అమలు చేయడం కోసం పని చేస్తోంది. దీనిని ఎన్ఐఎన్ఎఆర్ (నాసా, ఇస్రో సింథటిక్ అపర్చర్ రాడార్) అన్నది వాస్తవరూపంలో తుది దశలో ఉన్నట్టు డా. జితేందర్ సింగ్ తెలిపారు. ప్రారంభ దశలో ఉన్న తృష్ణ (ఖీఏాఊఱఔం - థర్మల్‌న్ప్రాబెడ్ ఇమేజింగ్ శాటిలైట్ ఫర్ హై రెజల్యూషన్ నాచురల్ రీసోర్స్ అసెస్‌మెంట్) పేరుతో ఉమ్మడి ఉపగ్రహ మిషన్‌ను అమలు చేయడం కోసం సిఎన్ఇఎస్ (ఫ్రెంచ్ నేషనల్ స్పేస్ ఏజెన్సీ)తో కలిసి ఇస్రో పని చేస్తోంది.

ఇస్రో, జెఎఎక్స్ఎ (జపాన్ ఏరోస్పేస్ ఎక్స్‌ప్లొరేషన్ ఏజెన్సీ) సంయుక్త చంద్ర ధ్రువ అన్వేషణ మిషన్‌ను అమలు చేయడానికి సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేశాయి.

అంతరిక్ష రంగంలో భారతీయ అంతరిక్ష విధానం - 2023ను విడుదల చేశారని ఎండ్ టు ఎండ్ కార్యకలాపాలను కొనసాగించడానికి ప్రైవేట్ రంగానికి ఆవిష్కరణల స్వేచ్ఛను అందిస్తుంది. అంతేకాక, ఇండియా నేషనల్ స్పేస్ ప్రమోషన్ అండ్ ఆథరైజేషన్ సెంటర్ (ఇన్-స్పేస్) అన్నది అంతరిక్ష రంగంలో ప్రైవేటు రంగ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించి, అధికారం ఇచ్చి, వృద్ధి చేసేందుకు ఏక గవాక్ష ఏజెన్సీగా పని చేస్తుంది.

కార్యక్రమ (ప్రోగ్రామాటిక్) ప్రాధాన్యతలను అభివృద్ధి చేయడం, అంతరిక్ష శాస్త్రం, భూమి పరిశీలన డేటా బేస్‌ను పెంపొందించడం, క్షేత్ర స్థాయి కేంద్ర నెట్‌వర్క్‌లను విస్తరించడం, ఉమ్మడి ప్రయోగాల ద్వారా ఉత్పత్తులు, సేవలను మెరుగుపరచడం, నైపుణ్య ప్రవాహానికి వేదికలను సృష్టించడం వంటి లక్ష్యాలతో ఇస్రో అంతర్జాతీయ సహకారాన్నికొనసాగిస్తుంది.

భారత్ - ఫ్రెంచ్ నౌకదళాల మధ్య 17వ విడత సమావేశాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:భారత నౌకాదళం (ఐఎన్) - ఫ్రెంచ్ నౌకాదళం (ఎఫ్ఎన్) సిబ్బంది మధ్య 17వ విడత సమావేశాలు ఈ నెల 06, 07 తేదీల్లో న్యూఢిల్లీలో జరిగాయి. భారత్ తరపున రియర్ అడ్మిరల్ నిర్భయ్ బాప్నా, ఫ్రాన్స్ తరపున రియర్ అడ్మిరల్ జీన్ మార్క్ దురాండొ ఈ సమావేశాలకు అధ్యక్షత వహించారు.సమావేశాల్లో చురుగ్గా చర్చలు జరిపిన రెండు పక్షాలు; కార్యాచరణ, శిక్షణ, ఎన్ఎంఈ మార్పిడి వంటి ప్రధాన విషయాలపై మాట్లాడుకున్నాయి. రెండు నౌకాదళాల మధ్య పెరుగుతున్న స్నేహాన్ని ఇరు పక్షాలు గుర్తించాయి, సముద్ర రంగంలో సహకారాన్ని మరింత పెంచుకోవ డానికి అంగీకరించాయి.

రియర్ అడ్మిరల్ జీన్ మార్క్ దురాండొ, ఈ నెల 07న, భారత డిప్యూటీ చీఫ్ ఆఫ్ నేవల్ స్టాఫ్ ఉ వైస్ అడ్మిరల్ తరుణ్ సోబ్తీతో సమావేశమయ్యారు. రెండు దేశాల మధ్య ఉన్నత స్థాయి సహకారంపై చర్చించారు. అంతకుముందు, 06వ తేదీన, ఐఎఫ్ఎస్-ఐవోఆర్‌ను కూడా ఆయన సందర్శించారు.

దేశీయ పరిశ్రమలపై పెరుగుతున్న దిగుమతుల ప్రభావం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధిలో సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) రంగం ముఖ్య పాత్ర పోషిస్తుంది. భారతదేశ స్థూల దేశీయోత్పత్తి (జీడిపి)లో ఎంఎస్ఎంఈ స్థూల విలువ జోడించిన (జివిఏ) వాటా దాదాపు 30%. ఆల్ ఇండియా మ్యానుఫ్యాక్చరింగ్ అవుట్‌పుట్‌లో ఎంఎస్ఎంఈ తయారీ ఉత్పత్తి వాటా దాదాపు 36%. ఆల్ ఇండియా ఎగుమతుల్లో ఎంఎస్ఎంఈ సంబంధిత ఉత్పత్తుల ఎగుమతుల వాటా దాదాపు 45%. 05.02.2024 నాటికి ఉద్యమ్ రిజిస్ట్రేషన్ పోర్టల్ మరియు ఉద్యమ్ అసిస్టెంట్ ప్లాట్‌ఫారమ్‌లో నమోదు చేసుకున్న ఎంఎస్ఎంఈలలో ఉద్యోగం పొందిన వారి సంఖ్య 16,86,6 4,562 (01.07.2020 నుండి 05.02.2024 వరకు).

చైనా మరియు బంగ్లాదేశ్ నుండి మానవ నిర్మిత ఫైబర్‌ల దిగుమతి డేటా అనుబంధం-ఎలో ఇవ్వబడింది. ఇంకా 2020-21 ఆర్థిక సంవత్సరం వరకు 2023-24 వరకు (31.01.2024 వరకు) కస్టమ్స్ ఫీల్డ్ ఫార్మేషన్‌లు మరియు డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ ద్వారా చైనా మరియు బంగ్లాదేశ్ నుండి పత్తిగా ప్రకటించబడిన పాలిస్టర్ దుస్తులను దిగుమతి చేసుకున్న సందర్భాలు ఏవీ నివేదించబడలేదు.ప్రభుత్వం టెక్స్‌టైల్స్ కోసం ఉత్పత్తి లింక్డ్ ఇన్సెంటివ్ (పిఎల్ఐ) స్కీమ్‌ను ఆమోదించింది దీని ఆమోదిత వ్యయం దేశంలో టెక్స్‌టైల్ రంగం పరిమాణం మరియు స్థాయిని సాధించడానికి మరియు పోటీతత్వాన్ని సాధించేందుకు వీలుగా దేశంలో మానవ నిర్మిత ఫైబర్స్ (ఎంఎంఎఫ్) దుస్తులు, ఎంఎంఎఫ్ వస్త్రాలు మరియు సాంకేతిక వస్త్ర ఉత్పత్తుల ఉత్పత్తిని ప్రోత్సహించడానికి ఐదు సంవత్సరాల కాలంలో రూ.10,683 కోట్లు.

బీసీలకు బడ్జెట్లో 20 వేలకోట్లు కేటాయించాలి ..

- బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేశ్

హైదరాబాద్ ఫిబ్రవరి 9 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టే 2024 బడ్జెట్లో బీసీల బడ్జెట్ను 20 వేల కోట్లకు పెంచాలని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేష్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. ఎన్నికల సమయంలో కామారెడ్డి వేదికగా రాబోయే 5 ఏళ్లలో బీసీలకు లక్ష కోట్లను కేటాయిస్తామన్న కాంగ్రెస్ తమ హామీ మేరకు ఈ బడ్జెట్లో బీసీ సంక్షేమానికి 20వేల కోట్లను కేటాయించి గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీలకు కేటాయించిన 5600 కోట్ల బడ్జెట్ను అధిగమించి చరిత్రలో నిలిచిపోయేలా బడ్జెట్ను ప్రవేశపెట్టాలని ఆకాంక్షించారు. అల్పాదాయ వర్గాలు , బలహీన వర్గాలను ఆర్థికంగా పరిపుష్టి గావించడానికి నిచ్చెనగా ఉపయోగపడే విద్యకు ప్రభుత్వం అధిక ప్రాధాన్య తనివ్వాలని కోరారు .. 2014 నుండి బడ్జెట్లో విద్యకు కేటాయిస్తున్న నిధులు క్రమంగా తగ్గుతూ వస్తున్నాయని ఆరోపించారు.. 2014-15 బడ్జెట్లో విద్యకు 10.89 శాతం నిధులను కేటాయించగా ఈ నిధుల శాతము 2022- 23 వచ్చేసరికి 6.24 శాతానికి చేరిన విషయాన్ని ప్రభుత్వం గమనించాలన్నారు. ఉన్నత విద్యకు నిధుల కేటాయింపు జరగకపోవడంతోబాటు ప్రైవేటు విశ్వవిద్యాలయాలకు గత ప్రభుత్వం తెరలేపిందని తద్వారా బీసీలు ప్రైవేటు విశ్వవిద్యాలయాల్లో తమ రిజర్వేషన్లను కోల్పోయారని ఈ సందర్భంగా తెలిపారు. ఇటీవల ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో సమీకృత బీసీ గిరిజన మైనారిటీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలకు భవనాలను ఏర్పాటు చేస్తామన్న దృష్ట్యా వాటికి అవసరమైన వ్యయాన్ని ఈ బడ్జెట్ లోనే కేటాయించాలన్నారు.. పేద మధ్య తరగతులకు అవసరమైన పారిశ్రామిక రంగం, యువతకు అవసరమైన స్వయం ఉపాధి, మహిళలకు ఉపయోగపడేలా సహకార రంగ గృహవసతుల కల్పన, సామాన్య ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన, విద్య, వైద్య రంగాలకు, బడ్జెట్లో అధిక నిధులను కేటాయించి పేదవారికి ప్రభుత్వం అండగా నిలవాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి దాసు సురేశ్ నివేదించారు..

అంతర్జాతీయ సదస్సులో పాల్గొన్న సాయుధ దళాల మహిళా అధికారులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10: రియాద్‌లో జరుగుతున్న వరల్డ్ డిఫెన్స్ షో (డిఆూ) 2024 లో భారతదేశం నుంచి త్రివిధ దళాలకు చెందిన మహిళా అధికారులు పాల్గొంటున్నారు. అన్ని రంగాల్లో మహిళలకు సమాన ప్రాతినిధ్యం ఉండాలి అన్న ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానంలో భాగంగా త్రివిధ దళాల్లో మహిళా సిబ్బంది, అధికారుల సంఖ్య పెరిగింది. రియాద్‌లో జరుగుతున్న వరల్డ్ డిఫెన్స్ షో లో భాగంగా నిర్వహిస్తున్న వివిధ సదస్సుల్లో భారత సాయుధ దళాలకు చెందిన స్క్వాడ్రన్ లీడర్ భావన కాంత్, కల్నల్ పొనుంగ్ డోమింగ్, లెఫ్టినెంట్ కమాండర్ పాల్గొన్నారు. 'ఇంటర్నేషనల్ ఉమెన్ ఇన్ డిఫెన్స్ ' అనే అంశంపై జరిగిన సదస్సులో సాయుధ దళాల తరపున స్క్వాడ్రన్ లీడర్ భావన కాంత్, కల్నల్ పొనుంగ్ డోమింగ్, లెఫ్టినెంట్ కమాండర్ ప్రాతినిధ్యం వహించారు. 2024 ఫిబ్రవరి 7న అమెరికా లోని సౌదీ రాయబారి ప్రిన్సెస్ రీమా బింట్ బందర్ అల్-సౌద్ ఆధ్వర్యంలో 'ఇంటర్నేషనల్ ఉమెన్ ఇన్ డిఫెన్స్ - ఇన్వెస్టింగ్ ఇన్ ఇన్‌క్లూజివ్ ఫ్యూచర్' అనే అంశంపై జరిగిన సదస్సులో భారత వైమానిక దళానికి చెందిన ఫైటర్ పైలట్ స్క్వాడ్రన్ లీడర్ భావనా కాంత్ పాల్గొని తన విజయ గాథలు వివరించారు. అడ్డంకులను దాటి వైమానిక దళంలో చేరిన స్క్వాడ్రన్ లీడర్ భావనా కాంత్ భారతదేశంలోని ఫైటర్ పైలట్ క్లబ్‌లో స్థానం సంపాదించింది. నాయకత్వం, స్థితిస్థాపకత , ఆధునిక యుద్ధ రంగంలో పెరుగుతున్న మహిళల పాత్రపై ఆమె చేసిన ప్రసంగం సదస్సులో పాల్గొన్న ప్రతి ఒక్కరిని ఆకర్షించింది. సదస్సుకు హాజరైన వివిధ దేశాలకు చెందిన ప్రతినిధులు భావనతో మాట్లాడి ఆమె అనుభవాలు తెలుసుకోవడానికి ఆసక్తి కనబరిచారు. రిపబ్లిక్ డే పరేడ్ (2021)లో పాల్గొన్న మొదటి మహిళా ఫైటర్ పైలట్ గా భావన చరిత్ర లిఖించారు. రిపబ్లిక్ డే 2024 ఫ్లైపాస్ట్‌లో కూడా భావన పాల్గొన్నారు.

భారత సైన్యంలో కల్నల్ గా విధులు నిర్వహిస్తున్న పొనుంగ్ డోమింగ్ 20 సంవత్సరాలకు పైగా సైన్యానికి సేవలు అందిస్తున్నారు. నార్తర్న్ సెక్టార్‌లో 15,000 అడుగుల పైన ఉన్న ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన బోర్డర్ టాస్క్ ఫోర్స్‌కు నాయకత్వం వహించిన మొదటి మహిళా అధికారి పొనుంగ్ డోమింగ్ . ఇంజనీరింగ్ అధికారిగా అనేక సవాళ్లతో కూడిన పనులు పూర్తి చేయడానికి సిబ్బందికి పొనుంగ్ డోమింగ్ నాయకత్వం వహించారు.

భారత నౌకాదళానికి చెందిన లెఫ్టినెంట్ కమాండర్ అన్ను ప్రకాష్ సముద్ర భద్రత, కార్యకలాపాలలో ఆమెకున్న నైపుణ్యాన్ని వివరించారు. విస్తారమైన భారత తీర ప్రాంతాన్ని రక్షించడంలో, ప్రాంతీయ స్థిరత్వాన్ని నిర్ధారించడంలో మహిళలు పోషిస్తున్న కీలక పాత్ర ను ఆమె సవివరంగా వివరించారు. సముద్ర రంగం భారతదేశం, ఇతర దేశాల మధుర్ సంబంధాలు, సహకారం మరింత బలపడడానికి లెఫ్టినెంట్ కమాండర్ అన్ను ప్రకాష్ కృషి చేస్తున్నారు.

వరల్డ్ డిఫెన్స్ షో2024లో ఈ ముగ్గురు అసాధారణ మహిళా అధికారులు పాల్గొనడం రక్షణ రంగంలో భారతీయ మహిళల పెరుగుతున్న పాత్రకు నిదర్శనంగా నిలిచింది. ఈ ముగ్గురూ 2024 ఫిబ్రవరి 08 న రియాద్‌లోని ఇంటర్నేషనల్ ఇండియన్ స్కూల్‌లో వివిధ పాఠశాలల నుండి దాదాపు 600 మంది పాఠశాల పిల్లలకు వారి అద్భుతమైన ప్రయాణం గురించి స్ఫూర్తిదాయకమైన ప్రసంగాన్ని అందిస్తారు. ఈ కార్యక్రమం యూనిఫాంలో ఉన్న భారతీయ మహిళల విభిన్న ప్రతిభ, నాయకత్వ నైపుణ్యాలు ప్రదర్శించడానికి ఒక వేదికగా ఉపయోగపడుతుంది, భవిష్యత్ తరాలకు వారి కలలను అనుసరించడానికి, కొత్త అవకాశాలు అన్వేషించడానికి స్ఫూర్తి అందిస్తుంది.

2024 ఫిబ్రవరి 04న ప్రారంభమైన వరల్డ్ డిఫెన్స్ షో ఫిబ్రవరి 08న ముగుస్తుంది. రక్షణ శాఖ సహాయ మంత్రి శ్రీ అజయ్ భట్ నాయకత్వంలో భారత ప్రతినిధి బృందం రియాద్‌ను సందర్శించింది.

చంద్రశేఖర్ కుటుంబ సభ్యులకు భువనేశ్వరి పరామర్శ

విజయవాడ, ఫిబ్రవరి 10: టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమంగా అరెస్టు అయినప్పుడు ఆవేదనతో మరణించిన వారిని ఓదార్చేందుకు రాష్ట్ర వ్యాప్తంగా నారాభువనేశ్వరి పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. నేడు ఆమె ఎన్టీఆర్ జిల్లాలో పర్యటిస్తున్నారు. నిన్న మాజీ మంత్రి దేవినేని ఉమ సోదరుడు దేవినేని చంద్రశేఖర్ మరణించిన విషయం తెలిసిందే. జిల్లా పర్యటనలో భాగంగా కంచికచర్లలోని చంద్రశేఖర్ నివాసానికి వెళ్లి ఆయన కుటుంబాన్ని నారా భువనేశ్వరి పరామర్శించారు. చంద్రశేఖర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.

వర్సిటీలకు నిధులు ఇవ్వండి.. యూజీసీ చైర్మన్ కు తిరుపతి ఎంపి విజ్ఞప్తి

తిరుపతి, ఫిబ్రవరి 10:రావాల్సిన నిధులు రాకపోవడంతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఇబ్బందులు పడుతున్న పలు యూనివర్సిటీల సమస్యలను పరిష్కరించాలని తిరుపతి లోక్ సభ సభ్యుడు మద్దెల గురుమూర్తి యూనివర్సిటీ గ్రాంట్ల సంఘం (యూజీసీ) చైర్మన్ కు విజ్ఞప్తి చేశారు.

శుక్రవారం ఢిల్లీలో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ చైర్మన్ ప్రొఫెసర్ మామిడాల జగదీష్ కుమార్‌తో భేటీ అయ్యారు. పలు అంశాలపై వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా తిరుపతి శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం మాత్రమే రాష్ట్రంలో ఏకైక మహిళా విశ్వవిద్యాలయం అని.. 12వ ప్రణాళిక కింద యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ విడుదల చేయాల్సిన గ్రాంట్ మొత్తం.రూ. 1,50,53,098 ఇంత వరకు విడుదల చేయలేదని ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

నిరుద్యోగులకు గుడ్ న్యూస్ ..పోటీ పరీక్షల వయో పరిమితి పెంపు

హైదరాబాద్, ఫిబ్రవరి 10: తెలంగాణ నిరుద్యోగులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభవార్తలు వినిపించారు . ఇప్పటికే మరో 15 వేల కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి సిద్ధంగా ఉన్నామని ప్రకటించిన ఆయన గ్రూపు-1 నోటిఫికేషన్ పైనా స్పష్టత ఇచ్చారు. అతి త్వరలో పెంచిన పోస్టులతో గ్రూపు-1 నోటిఫికేషన్ ఇస్తామని శుక్రవారం అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి అధికారికంగా ప్రకటించారు. అంతేకాదు.. గ్రూపు-1 అభ్యర్థుల వయో పరిమితిని 46 ఏళ్లకు పెంచుతామని హామీ ఇచ్చారు. కొన్ని నిబంధనల వల్ల టీఎస్‌పీఎస్‌సీ ప్రక్షాళన ఆలస్యమైందని అన్నారు. కాగా, మరో 60 పోస్టులకు ఆమోదం తెలిపింది. వీలైనంత త్వరగా నోటిఫికేషన్ ఇవ్వాలని టీఎస్‌పీఎస్సీకి ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటికే రెండుసార్లు రద్దయిన తెలంగాణ గ్రూప్-1 ఉద్యోగాలకు సంబంధించి త్వరలో కీలక ప్రకటన వెలువడనుంది. మొత్తం 563 పోస్టులకు కొత్తగా నోటిఫికేషన్ జారీ చేయనుంది.

ప్రత్యామ్నాయ వివాద పరిష్కార వ్యవస్థలను ప్రోత్సహించడంలో ముందున్న భారత ప్రభుత్వం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:ప్రత్యామ్నాయ వివాద పరిష్కార వ్యవస్థలను ప్రోత్సహించడంలో ప్రభుత్వం ముందంజలో ఉంది. సెక్షన్ 89, సివిల్ ప్రొసీజర్ కోడ్, 1908 కింద ప్రత్యామ్నాయ వివాదాల పరిష్కారం (ఏడిఆర్) ద్వారా వివాదాల పరిష్కారానికి ఎనేబుల్ చట్టపరమైన ఫ్రేమ్‌వర్క్ అందించబడింది. సెక్షన్ 89 లోక్ అదాలత్ ద్వారా పరిష్కారంతో సహా మధ్యవర్తిత్వం, రాజీ,మరియు న్యాయపరమైన పరిష్కారాన్ని గుర్తిస్తుంది. పార్టీలకు ఆమోదయోగ్యంగా ఉండే సెటిల్‌మెంట్‌కు సంబంధించిన అంశాలు ఉన్నట్లు కనిపించే చోట ఈ పద్ధతుల్లో దేని ద్వారానైనా సెటిల్‌మెంట్ కోసం వివాదాన్ని కోర్టు సూచించడానికి ఇది అందిస్తుంది.

ఇంకా, మధ్యవర్తిత్వ చట్టం, 2023లోని సెక్షన్ 6, పక్షాల మధ్య కాంపౌండ్ చేయదగిన మరియు పెండింగ్‌లో ఉన్న మ్యాట్రిమోనియల్ నేరాలకు సంబంధించిన ఏదైనా వివాదం సముచితమని భావించినట్లయితే, మధ్యవర్తిత్వం కోసం సూచించడానికి కోర్టును అనుమతిస్తుంది. అయితే, అటువంటి మధ్యవర్తిత్వం యొక్క ఫలితం ప్రస్తుతానికి అమలులో ఉన్న చట్టం ప్రకారం కోర్టు ద్వారా మరింతగా పరిగణించబడుతుంది. కాబట్టి, మధ్యవర్తిత్వ చట్టం, 2023లోని నిబంధనలు అందులో ఉన్న నిబంధనల ప్రకారం కాంపౌండ్ చేయదగిన నేరాల పరిష్కారాన్ని ఎనేబుల్ చేస్తాయి మరియు గుర్తించాయి.

కోర్టులలో పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారం న్యాయవ్యవస్థకు చెందిన ప్రత్యేక డొమైన్‌లో ఉంటుంది. కోర్టుల్లో కేసుల పరిష్కారంలో ప్రభుత్వానికి ప్రత్యక్ష పాత్ర ఉండదు. అయితే, న్యాయవ్యవస్థ ద్వారా కేసులను వేగంగా మరియు సమర్థవంతంగా పరిష్కరించేందుకు పర్యావరణ వ్యవస్థను అందించడానికి ప్రభుత్వం నిరంతరం ప్రయత్నాలు చేస్తోంది.

కోర్టుల్లో వ్యాజ్యాలను తగ్గించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది. న్యాయాన్ని వేగవంతం చేయాలనే లక

కావలి రోడ్డుప్రమాదంలో.. పెరుగుతున్న మృతుల సంఖ్య..

అమరావతి, ఫిబ్రవరి 10:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నెల్లూరు జిల్లా కావలి ముసునూరు సమీపంలో జాతీయ రహదారిపై ఇవాళ ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రెండు లారీలు, ఒక బస్సు ఢీ కొట్టుకున్న ఘటనలో ఏడుగురు మృతిచెందారు. మరో 20 మందికి పైగానే గాయపడ్డారు. చెన్నై నుంచి హైదరాబాద్ వెళుతున్న ట్రావెల్స్ బస్సును లారీ ఢీకొట్టింది. దీంతో అక్కడికక్కడే నలుగురు మృతిచెందారు. మరో ముగ్గురు చికిత్స పొందుతూ చనిపోయారు.. ప్రమాద తీవ్రతను బట్టి చూస్తుంటే మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.

సంఘటన స్థలానికి చేరుకున్న ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. మెరుగైన వైద్య చికిత్స కోసం క్షతగాత్రులను కావలి ప్రభుత్వ ఆసుపత్రికి యుద్ధ ప్రాతిపదికపై తరలించారు. అలాగే బాధితులకు ఎక్స్ గ్రేషియా అందేవిధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. జిల్లా ఎస్పీ ఘటన ప్రాంతానికి చేరుకుని పరిస్థితులను పరిశీలిస్తున్నారు. ప్రమాద సమయంలో బస్సులో 43 మంది ఉన్నారన్నారు.

రాష్ట్ర బడ్జెట్ తీవ్ర నిరాశ పరిచింది...

-అన్నదాతలను ఆగం చేసే విధంగా ఉన్న బడ్జెట్

-మాజీ ఆర్థిక మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు

హైదరాబాద్ ఫిబ్రవరి 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఈరోజు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ తీవ్ర నిరాశ పరిచిందని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడుతూ... ప్రజాపాలన అభాసుపాలు అయ్యిందని చెప్పారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ప్రజా దర్బార్‌ను ప్రతిరోజూ నిర్వహిస్తామని చెప్పారని.. కానీ అలా జరగడం లేదన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ వాగ్దానాలుగానే మిగిలిపోయాయని ఆరోపించారు. ఎన్నికల్లో ప్రకటించిన హామీలపై ప్రజలకు నమ్మకం కలిగించలేదన్నారు. అన్నదాతలను ఆగం చేసే విధంగా బడ్జెట్ ఉందన్నారు. అంకెలను మార్చి ఆంక్షలు పెట్టే విధంగా బడ్జెట్ ఉందని హరీశ్ రావు మండిపడ్డారు. వ్యవసాయ రంగానికి కేటాయించిన రూ. 19 వేల కోట్ల నిధుల్లో రైతు భరోసా ఎలా అమలు చేస్తారు అని ప్రశ్నించారు. రైతు భరోసాకు రూ.22 వేల కోట్ల రూపాయలు అవసరమని తెలిపారు. రైతు రుణమాఫీకు బడ్జెట్‌లో మొండి చేయి చూపారని హరీశ్ రావు మండిపడ్డారు.

24 గంటల కరెంట్ ఎక్కడ..

రైతు బీమాకు కేటాయింపులు ఎక్కడ ? అని నిలదీశారు. పంటలకు బోనస్ ఇస్తామని చెప్పిన మాటలు బోగస్‌గా మారాయని ఆరోపించారు. రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం దగా చేసిందన్నారు. అసెంబ్లీలో ప్రభుత్వం అబద్ధాలు చెబుతోందని విమర్శించారు. 24 గంటల కరెంట్ సరఫరాను రాష్ట్రంలో ఎక్కడ ఇస్తున్నారో చూద్దాం పదండి.. లాగ్ బుక్‌లు పరిశీలిద్దాం రావాలని సవాల్ విసిరారు. ఆరు గ్యారంటీలపై చట్టం చేస్తామని చెప్పారని.. అసెంబ్లీ రెండు సమావేశాలు అయిపోతున్నాయి ఎక్కడ చట్టం. చేశారని ప్రశ్నించారు. వంద రోజుల్లో హామీలు అమలు చేయలేమని కాంగ్రెస్ ప్రభుత్వం చేతులు ఎత్తేసిందన్నారు. కాంగ్రెస్ పచ్చి అబద్ధాలు చెబుతోందని ఆక్షేపించారు. జనవరి నెల ఆసరా పింఛన్లను కాంగ్రెస్ ప్రభుత్వం ఎగ్గొట్టిందని ధ్వజమెత్తారు. బడ్జెట్‌లో నిరుద్యోగ భృతి ప్రస్తావనే లేదన్నారు. ఉద్యోగులకు పీఆర్సీ, పెండింగ్ డీఏలు ఇవ్వాల్సి ఉన్నా.. వాటికి నిధుల కేటాయింపుపై ప్రస్తావనే లేదని హరీశ్ రావు మండిపడ్డారు.

దయాకర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మల్లిబాబు యాదవ్

ఖమ్మం, ఫిబ్రవరి 10:(నేటినిజం ప్రతినిధి): పొంగులేటి క్యాంప్ ఆఫీస్ ఇన్ చార్జి, జిల్లా కాంగ్రెస్ నాయకులు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మేనల్లుడు తుంబూరు దయాకర్ రెడ్డి జన్మదినం సందర్భంగా శనివారం పండితాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమక్షంలో డిసిసిబి డైరెక్టర్ పొంగులేటి ప్రధాన అనుచరుడు మేకల మల్లిబాబు యాదవ్, మేకపోతుల మహేష్ భారీ కేక్ కట్ చేసి దయాకర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ... జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉండి మంత్రి తరపున ఆందోళన పడవద్దు అని మనోధైర్యం, ఉత్సాహం కల్పిస్తూ, క్యాంప్‌ఆఫీస్ కే పరిమితం కాకుండా, శీనన్న సమయానుకూలంగా లేనప్పుడు గ్రామాలకు సైతం వెళ్లి కార్యకర్తల సమస్యను పరిష్కరిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటున్న దయాకర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు తెలిపారు. క్యాంప్ ఆఫీస్ కి వచ్చి ప్రజలు చెప్పుకుంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు మంత్రి కి తెలియజేస్తూ, మా అందరి సమస్యలపరిష్కారానికి కృషి చేస్తున్న దయాకర్ రెడ్డి నిండు నూరేళ్లు చల్లగా జీవించాలని కార్యకర్తలు నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బానోతు నరసింహ నాయక్, మత్స్యశాఖ సొసైటీ అధ్యక్షుడు మేకల మల్లికార్జునరావు, ఎల్ హెచ్ పిఎస్ మండల అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, మేకల మహేష్ బాబు, బండి ఉపేందర్, ధరావత్ హరిశ్చంద్ర, జక్కంపూడి వెంకటేశ్వర్లు, బండి లక్ష్మీ నర్సు, మొగిలి శ్రీను, బండి వీరన్న, జలగం శ్రీను పిచ్చయ్య, చల్ల మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యాలయాలలో ఉన్నతమైన సౌకర్యాలు

-పరీక్షలంటే భయం వీదాలి
-ఇష్టంతో చదవాలి
-ఒత్తిడికి గురి కాకూడదు
-విద్యార్థులకు ఉపాధ్యాయులు ఉన్నత చదువుల పై ప్రేరణా కల్పించాలి
- జిల్లా కలెక్టర్ రాజర్షి షా.

మెదక్, ఫిబ్రవరి 10:(నేటినిజం ప్రతినిధి):విద్యార్థులు భవిష్యత్ పై మంచి ప్రేరణా కల్గి ఉండాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా విద్యార్థులకు సూచించారు.స్థానిక మెదక్ పట్టణం లోని TNGO భవన్ లో ,శనివారం 10 వ తరగతి బీసీ హాస్టల్ విద్యార్థులకు, వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ మెదక్ ఆధ్వర్యంలో జిల్లాలో లో ఉన్న 22 హాస్టల్ ల నుంచి 222 మంది విద్యార్థులకు ప్రేరణా తరగతులు (motivational classes) నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ముఖ్య అతిథిగా హాజరైన, ప్రేరణా తరగతులను సావిత్రిబాయి పూలే జ్యోతి బాపూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి,జ్యోతి ప్రజ్వలన తో కర్యక్రమన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ ,10 వ తరగతి ఫలితాలలో మెదక్ జిల్లాను మొదటి స్థానం లో ఉంచాలన్నారు. 10 వతరగతి లో విద్యార్థులు మంచి జీవితం కోసం ప్రేరణా కల్గి ఉండాలన్నారు. పరీక్షలు అంటే భయం వీదాలన్నారు. ఇష్టంతో చదవాలన్నారు .ఒత్తిడికి గురికావొద్దాని పిలుపునిచ్చారు.

ఉన్నత చదులవుల కోసం ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రేరణా కల్పించాలన్నారు. ఉన్నాయని,అనుభవమైన ఉపాధ్యాయులు తో పాటు అన్ని రకాల పుస్తకాలు , స్నాక్స్ అల్ ఇన్ వన్ లాంటి స్టడీ మెటీరియల్స్ ను, విద్యార్థులకు క్రమం తప్పకుండా అందిస్తున్నామన్నారు.హాస్టల్ లో ఉండే విద్యార్థుల కోసం, ప్రత్యేక స్టడీ హావర్స్ ,ప్రత్యేక టుటర్స్ లను నియమించి అనుభవం గల నిపుణులతో ప్రేరణా తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు.జీవితం లో మంచి భవిష్యత్ కు పదవ తరగతి కీలకం అన్నారు.పదవతరగతి లో ఉన్న సబ్జెక్ట్ లను నిర్లక్ష్యం చేయొద్దని,పదవ తరగతి సబ్జెక్ట్ లు కేంద్ర ,రాష్ట్ర స్థాయి లో ఉండే సివిల్స్, గ్రూప్ 1,2,3 లాంటి పరీక్షలు ఉపయోగ పడతాయన్నారు. పరీక్షలు కొన్ని రోజులే సమయం ఉన్నందున సమయాన్ని వృదా చేయొద్దన్నరు. టీవీ , ఫోన్ ,సోషల్ మీడియాలో లాంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. ం.ః.అ.ఆ గ్రూప్ ల విద్యార్థులను విభజించాలమని , అ,ఆ గ్రూపు విద్యార్థుల పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.పదవ తరగతి విద్యార్థులు సమన్వయము తో చదువు కోవాలన్నారు . హాస్టల్ లో విద్యార్థులను హాస్టల్ వార్డెన్ లు ,ఉదయం నిద్ర లేపి చదివించాలని, పరీక్షల సమయంలో లో విద్యార్థులను క్రమశిక్షణ గా ఉండేలా వార్డెన్ లు బాధ్యత తీసుకోవాలన్నారు. 10వ తరగతి లో శత శాతం పలితాలు లక్ష్యం గా విద్యార్థులు, ఉపాధ్యాయులు పని చేయాలన్నారు. మెదక్ జిల్లా వ్యాప్తంగా 22 బీసీ హాస్టల్ లలో 222 మంది విద్యార్థులు ఈ సం:రానికి పదవతరగతి లో పరీక్షలకు సిద్ధంగా ఉన్నారని, విద్యార్థులు అన్ని సబ్జెక్ట్ లలో మంచి మార్కులు వచ్చేలా విషయ నిపుణులతో ప్రేరణా తరగతులు నిర్వహిస్తున్నామని, ఉదయం ,సాయంత్రం స్నాక్ అందిస్తున్నామన్నారు. అంతకు ముందు వివిధ సబ్జెక్ట్ నిపుణులు విద్యార్థులకు ప్రేరణా తరగతులు బోధించారు.అనంతరం జిల్లా కలెక్టర్ రాజర్షి షా విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ లు,పెన్నులు అందించారు.ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు బీసీ సంక్షేమ శాఖ అధికారి నాగరాజు గౌడ్, నర్సాపూర్ మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్ TNGO జిల్లా అధ్యక్షుడు నరేందర్ TNGO జిల్లా కార్యదర్శి రజ్ కుమార్ ,శ్రీనివాస్ ,హాస్టల్ వార్డెన్ లు, విద్యార్థులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జార్ఖండ్‌లోని పక్రి బర్వాదిహ్ కోల్ మైనింగ్ ప్రాజెక్ట్ ద్వారా ప్రభావితమైన కుటుంబాల పునరావాసం, పరిహారం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:జార్ఖండ్‌లో ఎన్‌టిపిసికి చెందిన పక్రి బర్వాదిహ్ బొగ్గు గనుల ప్రాజెక్ట్ ద్వారా ప్రభావితమైన కుటుంబాల పునరావాసం మరియు పరిహారం గురించి కేంద్ర విద్యుత్ మరియు నూతన డ పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి తెలియజేశారు.

భూసేకరణ, పునరావాసం మరియు పరిహారంలో న్యాయమైన మరియు పారదర్శకత హక్కు (ఆర్ఎఎ సిటిఎల్ఏఆర్ఆర్) చట్టం, 2013 నిబంధనలు పక్రి బర్వాదిహ్ బొగ్గు గనుల ప్రాజెక్ట్‌కు వర్తించవు. భూ యజమానులు మరియు ప్రాజెక్ట్ ప్రభావిత కుటుంబాలకు (పిఏఎఫ్ఎస్) విస్తరించదగిన అన్ని నోటిఫికేషన్‌లు మరియు ప్రయోజనాలు ఆర్ఎఫ్‌సిటి ఎల్ఏఆర్ఆర్ చట్టం 2013 అమలులో ఉన్న తేదీకి ముందు అంటే 01.09.2015కి ముందే నిర్ణయించబడ్డాయి.

బొగ్గు బేరింగ్ ఏరియాస్ (సముపార్జన మరియు అభివృద్ధి), చట్టం, 1957లోని సెక్షన్ 14(2) కింద ఏర్పాటు చేసిన ట్రిబ్యునల్ ద్వారా పరిహారం వివాదాలను పరిష్కరించేందుకు నిబంధన ఉంది.

పక్రి బర్వాదిహ్ బొగ్గు గనుల ప్రాజెక్ట్ బాధిత కుటుంబాల పునరావాసం మరియు పరిహారం గురించి జార్ఖండ్ ప్రభుత్వం ఒక రిజల్యూషన్‌ను జారీ చేసింది. అంటే సంకల్ప్ (సంకల్ప్ నంబర్ 116/ఆర్ తేదీ 27.02.2013) నష్టపరిహారం / ప్రయోజనాల కోసం ల్యాన్‌డౌన్‌దారులకు విస్తరించబడుతుంది. పిఏఎఫ్‌లు సంకల్ప్ నిబంధనలు పాటిస్తున్నారు.

ఈ సమాచారాన్ని కేంద్ర విద్యుత్ మరియు నూతన డ పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి శ్రీ ఆర్.కె.సింగ్ ఈరోజు, ఫిబ్రవరి 8, 2024న లోక్‌సభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానంలో తెలిపారు.

అధికారుల అండతో నింబోలి అడ్డా బర్త్ పుర జోరుగా అక్రమ నిర్మాణాలు

-అంబర్పేట్ సర్కిల్ 16 సెక్షన్ ఆఫీసర్ పై వెంటనే తగు చర్యలు తీసుకోవాలి
-శివసేన తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్ డిమాండ్

హైదరాబాద్ ఫిబ్రవరి 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్);అధికారుల అండతో నింబోలి అడ్డా బర్త్ పుర జోరుగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని వెంటనే ప్రభుత్వం స్పందించి అవినీతికి అక్రమాలకు పాల్పడుతున్న సర్కిల్ 16 అంబర్పేట్ సెక్షన్ ఆఫీసర్ శ్రీధర్ పై వెంటనే తగు చర్యలు తీసుకోవాలని శివసేన తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.సుదర్శన్ డిమాండ్ చేసారు. అక్రమ నిర్మాణదారులకు పూర్తిగా సహకరిస్తూ అవినీతికి పాల్పడుతూ జిహెచ్ఎంసి నీ బ్రెస్ట్ పట్టిస్తున్న సెక్షన్ ఆఫీసర్ శ్రీధర్ అవినీతి అక్రమాలకు అంతు లేకుండా పోతుందని ఆయన ఆరోపించారు.అక్రమ నిర్మాణదారులను ఇంటికి పిలిపించుకొని లావాదేవీలు జరిపిస్తున్నాడని, ఏసీబీ అధికారులు విజిలెన్స్ అధికారులు జిహెచ్ఎంసి కమిషనర్ గారు ఇతనిపై వెంటనే తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉన్నదన్నారు. ఫోన్ చేస్తే సమాధానం సరిగ్గా ఇవ్వడు దురుసుగా మాట్లాడే శ్రీధర్ టౌన్ ప్లానింగ్ కు ఇతను పనికిరాడని, విచారణ జరిపించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.అంతే కాకుండా కాచిగూడ నారాయణగూడ బాగ్ అంబర్పేట్ అంబర్పేట్ బతుకమ్మ కుంట హిమాయత్ నగర్ నింబోలి అడ్డా బర్త్ పుర జోరుగా అక్రమ నిర్మాణాలు. జరుగుతున్నాయని పెరోన్నారు.

ఫిషరీస్ ఎండ్ ఆక్వాకల్చర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్ (ఎఫ్ఐడిఎఫ్) యొక్క పొడిగింపునకు ఆమోదం తెలిపిన మంత్రి మండలి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:ఇప్పటికే సమ్మతించిన 7522.48 కోట్ల రూపాయల నిధి మరియు 939.48 కోట్ల రూపాయల బడ్జెటు పరమైన సమర్థన లతో ఫిషరీస్ ఎండ్ ఆక్వాకల్చర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్ (ఎఫ్ఐడిఎఫ్) ను 2025-26 వరకు మరొక మూడు సంవత్సరాల పాటు పొడిగించడానికి మాన్య ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షత న సమావేశమైన కేంద్ర మంత్రి మండలి ఆమోదాన్ని తెలియజేసింది.

చేపల పెంపకం రంగాని కి ఆధారమైనటువంటి మౌలిక సదుపాయాల అవసరాలను తీర్చడం కోసం కేంద్ర ప్రభుత్వం 2018-19 లో 7522.48 కోట్ల రూపాయల మొత్తం ధన రాశి తో ఫిషరీస్ ఎండ్ ఆక్వాకల్చర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలఎమెంట్ ఫండ్ (ఎఫ్ఐడిఎఫ్) ను ఏర్పాటు చేసింది. 2018-19 మొదలుకొని, 2022-23 మధ్య కాలం లో ఎఫ్ఐడిఎఫ్ అమలు తాలూకు తొలి దశ లో చేపల పెంపకం సంబంధి మొత్తం 121 వివిధ పథకాల మౌలిక సదుపాయాల నిర్మాణం కోసం 5588.63 కోట్ల రూపాయల ఖర్చు ను ఆమోదించడం జరిగింది. ఎఫ్ఐడిఎఫ్ వర్తింపు ను విస్తరించినందువల్ల ఫిశింగ్ హార్బర్ లు, ఫిశ్ లాండింగ్ సెంటర్ లు, ఐస్ ప్లాంటు లు, చలవ గిడ్డంగులు, చేపల రవాణా సంబంధి సదుపాయాలు, ఇంటిగ్రేటెడ్ కోల్డ్ చైన్, ఆధునిక చేపల బజారులు, బ్రూడ్ బ్యాంకులు, చేపల ను పెంచే చెరువులు, చేపలు మరియు రొయ్యల పెంపకం, ఫిశ్ సీడ్ ఫార్మ్ స్, చేపల పెంపకానికి సంబంధించినటువంటి అత్యాధునిక శిక్షణ కేంద్రాలు, ఫిశ్ ప్రోసెసింగ్ యూనిట్ లు, చేపల కు అవసరమైన దాణా ను తయారు చేసే మిల్లు లు/ప్లాంటు లు, జలాశయాల లో పంజరాల వంటి నిర్మాణాల ను ఏర్పరచి వాటి లో చేపల ను పెంచడం, సముద్ర అంతర్భాగం లో చేపల ను పట్టడం కోసం ఉద్దేశించిన నౌకల ను ప్రవేశపెట్టడం, రోగ నిదాన ప్రయోగశాల లు, మేరికల్చర్ ఎండ్ ఆక్వాటిక్ క్వారంటీన్ సదుపాయాలు వంటి వివిధ సౌకర్యాల ను అభివృద్ధి పరచడం ముమ్మరం కానుంది.

నోడల్ లోనింగ్ ఎన్ టిటీస్ (ఎన్ఎల్ఇ స్) అంటే వ్యవసాయం మరియు గ్రామీణాభివృద్ధి విషయాల జాతీయ బ్యాంకు (ఎన్ఏబిఎఆర్‌డి), జాతీయ సహకార సంఘాల అభివృద్ధి సంస్థ (ఎన్‌సిడిసి), ఇంకా అన్ని షెడ్యూల్డ్ బ్యాంకుల మాధ్యం ద్వారా గుర్తించిన ఫిషరీస్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ సంబంధి సదుపాయాల ను అభివృద్ధి పరచడానికి రాష్ట్ర ప్రభుత్వాలు/కేంద్రపాలిత ప్రాంతాలు సహా అర్హత కలిగిన ఎన్ టిటీ స్ (ఇఇ స్) కు తగ్గింపు రేటుల కు ఆర్థిక సహాయాన్ని అందజేయడాన్ని ఎఫ్ ఐడిఎఫ్ కొనసాగించనుంది; ప్రభుత్వం ఈ తరహా సంస్థల లో కూడా భాగం వంచుకొంటాయి. ప్రభుత్వం ఎఫ్ఐడిఎఫ్ నోడల్ లోనింగ్ ఎన్‌టిటీస్ (ఎన్ఎల్ఇ స్) ద్వారా తక్కవ లో తక్కువ 5 శాతం వార్షిక వడ్డీ రేటు తో రాయితీసహిత ఆర్థిక సహాయాన్ని అందించడం కోసం 12 సంవత్సరాల తిరిగి చెల్లింపు కాలావధి కి గాను రెండు సంవత్సరాల రుణ విరామం తో ఒక్కో సంవత్సరానికి 3 శాతం వడ్డీ తగ్గింపు ను అనుగ్రహిస్తుంది.

ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ మరియు పాడి విభాగానికి ఆధారమైన మౌలిక సదుపాయాల అభివృద్ధి కి గాను అందించిన నిధి తో నవ పారిశ్రామికవేత్తల కు, వ్యక్తిగత రైతుల కు, సహకార సంఘాల కు వాటి ప్రాజెక్టుల నిమిత్తం పరపతి పూచీ సౌకర్యాన్ని కూడాను సమకూర్చుతుంది.

ఎఫ్ఐడిఎఫ్ లో భాగం గా అంతమైన సంస్థల లో రాష్ట్ర ప్రభుత్వాలు/కేంద్రపాలిత ప్రాంతాలు, ప్రభుత్వ యాజమాన్యం లోని కార్పొరేషన్ లు, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు, ప్రభుత్వ ప్రాయోజిత సంస్థలు, ప్రభుత్వ సమర్థన ను కలిగి ఉన్న సంస్థలు, చేపల పెంపకం సంబంధి సహకార సమాఖ్యలు , సహకార సంఘాలు, చేపల ను పెంచేటటువంటి రైతులు డ చేపల సంబంధి ఉత్పాదనల సంబంధి కార్యకలాపాల లో నిమగ్నం అయినటువంటి సామూహిక బృందాలు, పంచాయతీరాజ్ సంస్థలు, స్వయం సహాయ సమూహాలు (ఎస్‌హెచ్‌జి స్), ప్రభుత్వేతర సంస్థలు (ఎన్‌జిఒ స్), మహిళలు మరియు మహిళా నవపారిశ్రామికవేత్తలు, ప్రైవేటు కంపెనీలు ఉన్నాయి.

ఎఫ్ఐడిఎఫ్ తొలి దశ లో 27 ప్రాజెక్టుల ను పూర్తి చేయడమైంది. చేపల ను పట్టడం లో పాలుపంచుకొనే 8100 కు పైగా నౌకల కోసం సురక్షితమైన లాండింగ్ ఎండ్ బెర్తింగ్ సదుపాయాల ను సిద్ధ: చేయడం పూర్తి అయింది. ఫిశ్ లాండింగ్ లో 1.09 లక్షల టన్నుల వృద్ధి సమోదు అయింది. సుమారు 3.3 లక్షల మంది మత్స్యకారుల కు మరియు ఇతర స్టేక్ హోల్డర్ లకు లబ్ధి ని చేకూర్చడం జరిగింది. ఈ క్రమం లో మరి ప్రత్యక్షం గా, పరోక్షం గా 2.5 లక్షల ఉద్యోగ అవకాశాల ను కల్పించడమైంది.

ఆర్థిక వనరుల ను విస్తరించడం వల్ల ఎఫ్ఐడిఎఫ్ కు ప్రయోజనం కలుగుతుంది. ప్రభుత్వ రంగం నుండి, ప్రైవేటు రంగం నుండి చేపల పరిశ్రమ మరియు ఆక్వాకల్చర్.. ఈ రెండిటికి మౌలిక సదుపాయాల అభివృద్ధికై అధిక పెట్టుబడుల కు ప్రోత్సాహం లభించగలదు. అదే జరిగితే ఫిశరీస్ మరియు ఆక్వాకల్చర్ రంగం యొక్క విస్తరణ కు, ఆర్థికాభివృద్ధి కి దన్ను దొరుకుతుంది. ఎఫ్ఐడిఎఫ్ అనేది చేపల పరిశ్రమ మరియు ఆక్వాకల్చర్ కోసం ఆధునిక మౌలిక సదుపాయాల ను నిర్మించడాని కి ఊతాన్ని ఇవ్వడం ఒక్కటే కాకుండా ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన (పిఎమ్ఎమ్ఎస్‌వై), ఇంకా కిసాన్ క్రెడిట్ కార్డ్ (కెసిసి) ల ఫలితాల ను అందుకోవడం లో సహాయకం గా ఉండబోతోంది; దీనితో పాటు గా ఈ రంగం లో ఆసక్తి ఉన్న వారి ని దీనిలోకి తీసుకు రావడం కోసం ఒక ముఖ్యమైన పథకం వలె మారగలదు. ఫలితం గా పెట్టుబడి, ఉపాధి అవకాశాల కల్పన, చేపల ఉత్పత్తి లో పెరుగుదల, మరియు చేపల పెంపకం, ఇంకా ఆక్వాకల్చర్ రంగం లో సకారాత్మకమైన మార్పు లు చోటు చేసుకోగలవు.

జాతీయ ఈ-పరిపాలన సేవల అమలుపై వార్షిక నివేదిక 2023ను విడుదల చేసిన డి ఏఆర్ పీజీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:జాతీయ ఈ-పరిపాలన సేవల అమలుపై రూపొందించిన వార్షిక నివేదిక 2023 ను పరిపాలన సంస్కరణలు, ప్రజా ఫిర్యాదుల శాఖ (డి ఏఆర్ పీజీ) విడుదల చేసింది. జాతీయ ఇ-గవర్నెన్స్ సర్వీస్ డెలివరీ అసెస్‌మెంట్ వ్యవస్థ క్రింద తప్పనిసరి చేసిన ఈ -సేవలు, మొత్తం ఈ -సేవలు అమలులో రాష్ట్రాలు / కేంద్రపాలిత ప్రాంతాలు సాధించిన గణనీయమైన పురోగతిని నివేదికలో పొందుపరిచారు.

ఈ -సేవల అమలును ప్రోత్సహించడానికి డి ఏఆర్ పీజీ ఆధ్వర్యంలో భోపాల్, ముంబై , గౌహతిలో మూడు ప్రాంతీయ సమావేశాలు జరిగాయి. ఈ సమావేశాలలో కేంద్ర ప్రజా ఫిర్యాదులు, సిబ్బంది వ్యవహారాల శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్, ఆయా రాష్ట్రాల సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

తాజా గణాంకాల ప్రకారం, రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలు 2023 డిసెంబర్ నెలలో మొత్తం 16,487 ఈ -సేవలు అందించాయి. 2023 ఏప్రిల్ నెలలో ఈ సంఖ్య 11,614గా ఉంది రాష్ట్ర/కేంద్రపాలిత ప్రాంతాలు అమలు చేస్తున్న చర్యలు, డి ఏఆర్ పీజీ నిర్వహిస్తున్న నెలవారీ సమావేశాలు, ఉత్తమ విధానాల అమలులో సహకారం, రంగాల వారీగా వివరణాత్మక కేంద్రీకృత విశ్లేషణ వల్ల ఈ సేవల అమలులో గణనీయమైన అభివృద్ధి కనిపించింది. ఈ- సేవల అమలులో ఇతర రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల కంటే జమ్మూ, కాశ్మీర్ ముందు ఉంది. జమ్మూ, కాశ్మీర్ లో గరిష్ట సంఖ్యలో 1,117 ఈ -సేవలు అమలు జరుగుతున్నాయి.

ప్రస్తుతం ఈ-సేవ ద్వారా అందించడానికి అవకాశం ఉన్న తప్పనిసరి సేవల్లో 76% సేవలను రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు అందిస్తున్నాయి. 2021 నివేదిక ప్రకారం ఈ సేవల అమలు శాతం 69గా ఉంది. ఒకే ఏకీకృత పోర్టల్ ద్వారా రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలు ఈ సేవలు అందించేలా చూసేందుకు జాతీయ ఇ-గవర్నెన్స్ సర్వీస్ డెలివరీ అసెస్‌మెంట్ వ్యవస్థ కృషి చేస్తోంది. జమ్మూ, కాశ్మీర్ తో పాటు కేరళ, అస్సాం, ఒడిశా రాష్ట్రాలు తమ తమ ఏకీకృత పోర్టల్‌ల ద్వారా వంద శాతం ఈ -సేవలు అందిస్తున్నాయి. ఇతర రాష్ట్రాలు / కేంద్రపాలిత ప్రాంతాలు కూడా గణనీయమైన పురోగతి సాధించాయి.

రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఉత్తమ పద్ధతుల అమలు జరిగేలా చూసేందుకు పరిపాలన సంస్కరణలు, ప్రజా ఫిర్యాదుల శాఖ చర్యలు అమలు చేస్తోంది. ఫేస్‌లెస్, స్వయంచాలక అర్హత ఆధారిత సేవలను ప్రోత్సహించడానికిచర్యలు అమలు చేస్తోంది. . 2023 మార్చి నుంచి డిసెంబర్ వరకు నెలవారీ నివేదికలను పరిపాలన సంస్కరణలు, ప్రజా ఫిర్యాదుల శాఖ విడుదల చేసింది.వీటిలో 7 రంగాలు, 40 / అప్లికేట్ అధికారులతో శాఖ కి పైగా ఉత్తమ విధానాల వివరాలను పొందుపరిచారు.

మరింత పటిష్టంగా ఈ -సేవలు అందించడానికి ఆర్టీఎస్ కమిషనర్లు సమావేశాలు నిర్వహిస్తోంది. భవిష్యత్తులో అమలు చేయాల్సిన ఈ-పరిపాలన విధానాలు, సాంకేతిక పరిజ్ఞానంపై డి ఏఆర్ పీజీ మేధోమథన కార్యక్రమం నిర్వహించింది.

ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ'ఇండియా' కూటమికి వరుస దెబ్బలు

-పంజాబ్‌లోని 13 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటిస్తాం

-తమ ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) అధినేత కేజ్రీవాల్

లన్యూఢెల్లి ఫిబ్రవరి 10 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); 2024 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీని ఓడించడమే లక్ష్యంగా.. కొన్ని ప్రధాన ప్రతిపక్ష పార్టీలు కలిసి 'ఇండియా' కూటమిగా ఏర్పడిన విషయం తెలిసిందే. మొదట్లో ఈ కూటమి చాలా బలంగానే కనిపించింది. కొన్ని సమావేశాలను విజయవంతంగా నిర్వహించింది కూడా! కానీ.. ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ ఈ కూటమికి వరుస దెబ్బలు తగులుతున్నాయి. తొలుత ఈ కూటమిని ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించిన బిహార్ సీఎం నితీశ్ కుమార్.. ఉన్నట్లుండి ఈ కూటమి నుంచి వైదొలిగారు. అటు.. బెంగాల్ సీఎం మమతా బెనర్జీ సైతం ఎన్నికల్లో ఒంటరిగానే పోటీలకు వెళ్లాలని నిర్ణయించారు. ఇప్పుడు ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ సైతం అలాంటి సంచలన నిర్ణయమే తీసుకుని.. కూటమికి దిమ్మతిరిగే షాకిచ్చారు.పంజాబ్‌లోని మొత్తం 13 లోక్‌సభ స్థానాలకు అ

సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థుల ప్రతిభకు నిదర్శనం

– ప్రిన్సిపాల్ వి.బోస్

ఖమ్మం, ఫిబ్రవరి 10:(నేటినిజం ప్రతినిధి): ఖమ్మం నగరంలోని పుట్టకోట బొమ్మ కాలేజ్ నందు నిర్వహిస్తున్న తిరుమలాయపాలెం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశం నిర్వహించడం జరిగినది.

ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని ఆంగ్లంలో మాట్లాడుతూ... వారి ప్రతిభా పాటవాలను కనపరిచారు. ఈ సందర్భంగా ప్రధాన చార్యులు వి.బోస్ మాట్లాడుతూ... ఉపాధ్యాయులను, విద్యార్థులను ప్రశంసించారు. అదేవిధంగా విద్యార్థులను ఒక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల నుండి మరొక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు బదిలీ దరఖాస్తు చేసుకోవచ్చు అని తెలియజేశారు. పేరెంట్స్ కమిటీ చైర్మన్ వేణుగోపాల్ మాట్లాడుతూ...విద్యార్థుల ఇబ్బందుల దృష్ట్యా వారి కోసం నూతన భవన నిర్మాణం కొరకు తప్పకుండా కమిటీ అందరూ కలిసి కృషి చేస్తుందని తెలియజేశారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు వాసు, మురళి, శ్రీనివాస్, త్రివేణి, వేదాంత చారిల ఆధ్వర్యంలో తల్లి తండ్రుల సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.

అనాథ వధువు వివాహానికి వెస్సో ట్రస్ట్ చేయూత

గుంటూరు ఫిబ్రవరి 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్);గుంటూరు సీతానగర్ నివాసి చి. బామల తిరుపతమ్మ(30) బాల్యంలోనే తల్లితండ్రులు అనారోగ్య కారణాలతో మృతి చెందడంతో, పసిప్రాయం నుంచి తన అమ్మమ్మ దగ్గరే పెరుగుతున్నది. కొద్ది సంవత్సరాలుగా స్థానిక బట్టల దుకాణంలో పనిచేస్తూ, వచ్చే చిరు జీతంలో సగం అద్దెకు పోగా, మిగిలిన జీతంతో అమ్మమ్మతో జీవిస్తున్నది. ఈ నెల 11 వ తేదిన తమ నివాసానికి దగ్గరలో ఉన్న గుడిలో తన పెళ్లి జరుగబోతోందని, అందుకోసం ఒక లక్ష రూపాయలు ఆర్థిక సహాయం చేయమని, విజయవాడ సామాజిక సేవకులు బ్రహ్మశ్రీ కటకం శ్రీనివాసాచారి (శ్రీనివాస నిలయం చారిటీస్) ద్వారా వెస్సోని ఆశ్రయించారు. వెస్సో గౌరవ దాతల సహకారంతో వధువు కు రూ.60,400/-లు అందజేసింది. ఈ సందర్భంగా వెస్సో ట్రస్ట్ అధ్యక్షులు బంగారు తాతారావు విశ్వకర్మ మాట్లాడుతూ పెళ్లికి కావలసిన కనీస ఖర్చులకి కూడా ఇబ్బంది పడుతున్న ఒక పేద ఆడపడుచుకు ఆర్థిక సహాయం చేసి ఆశీర్వదించిన గౌరవ దాతలకు హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు.

లోక్‌సభ ఎన్నికలలోపు పౌరసత్వ సవరణ చట్టం అమలు

– కేంద్ర హోంమంత్రి అమిత్ షా కీలక ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: దేశంలో సీఏఏ అమలు చేయడంపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా కీలక ప్రకటన చేశారు. రానున్న లోక్‌సభ ఎన్నికల లోపు పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ)ని నోటిఫై చేసి అమలు చేస్తామని అమిత్ షా తెలిపారు. ఈ చట్టాన్ని డిసెంబర్ 2019లో పార్లమెంట్ ఆమోదించిందని.. అం ం ఎవరి పౌరసత్వాన్ని హరించదన్నారు. అం ం.. బంగ్లాదేశ్, పాకిస్తాన్ సహా ఇతర దేశాల నుంచి వచ్చిన శరణార్థులకు పౌరసత్వం అందించే చట్టం అని పేర్కొన్నారు అమిత్ షా. ఇు బెనీలి గ్లోబల్ బిజినెస్ సమ్మిట్ 2024లో పాల్గొన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా.. సీఏఏ సహా అనేక పొలిటికల్ అంశాలపై కీలక వ్యాఖ్యలు చేశారు.

400లకు పైగా సీట్లు ఖాయం..

వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి 370 సీట్లు, ఎన్డీయేకు 400కు పైగా సీట్లు వస్తాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా విశ్వాసం వ్యక్తం చేశారు. ఈసారి 400కు పైగా సీట్లు సాధించి ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో ఎన్డీయే వరుసగా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుందని అన్నారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై సస్పెన్స్ ఏమీ లేదని.. ఈసారి కాంగ్రెస్, దాని మిత్ర పక్షాలన్నీ విపక్ష స్థానంలోనే ఉంటాయన్నారు. జమ్మూ కాశ్మీర్‌లో రాజ్యాంగంలోని ఆర్టికల్ 370ని తమ ప్రభుత్వం రద్దు చేసిందని.. ఈ కారణంగానే దేశ ప్రజలు బీజేపీకి 370 సీట్లు, ఎన్డీయేకు 400కు పైగా సీట్లు ఇచ్చి ఆశీర్వదిస్తారని ధీమా వ్యక్తం చేశారు అమిత్ షా. జయంత్ చౌదరి నేతృత్వంలోని రాష్ట్రీయ లోక్ దళ్ (ఆర్ఎల్‌డి), శిరోమణి అకాలీదళ్ (ఎస్ఎడి), మరికొన్ని ప్రాంతీయ పార్టీలు జాతీయ ఎన్‌డిఏ కూటమిలో చేరడంపై పాత్రికేయులు అడిగిన ప్రశ్నకు షా స్పందిస్తూ.. బీజేపీ కుటుంబ నియంత్రణను నమ్ముతోందని అన్నారు. కానీ రాజకీయాల్లో కాదన్నారు. పొత్తులపై చర్చలు జరుగుతున్నాయని చెప్పారు.

దేశ విభజనకు ఆ పార్టీయే కారణం..

కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రపై స్పందించిన అమిత్ షా.. 1947లో దేశ విభజనకు కాంగ్రెస్ పార్టీనే కారణమని, ఇలాంటి పాదయాత్రను కొనసాగించే హక్కు నెహ్రూ-గాంధీ వారసులకు లేదన్నారు. పార్లమెంట్‌లో శ్వేతపత్రం విడుదల చేయడంపై ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చిన అమిత్ షా.. 2014లో అధికారం కోల్పోయిన కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ కూటమి దేశం ముందు ఎలాంటి గందరగోళ పరిస్థితిని మిగిల్చిందో తెలుసుకునే హక్కు దేశానికి ఉందన్నారు. 2014లో ఆర్థిక వ్యవస్థ దారుణంగా ఉందన్నారు. ఎక్కడ చూసినా అవినీతి, మోసాలే ఉన్నాయన్నారు.

ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించాం..

ఇప్పుడు భారతదేశం ఆర్థికంగా పురోగమిస్తోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. 10 సంవత్సరాల తర్వాత తమ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించిందన్నారు. భారీ స్థాయిలో విదేశీ పెట్టుబడులు తీసుకువచ్చిందన్నారు. ఎక్కడా అవినీతి జరుగలేదన్నారు. అందుకే ఇప్పుడు శ్వేతపత్రం విడుదల చేశామని చెప్పారు కేంద్రమంత్రి. ఇదే సమయంలో రామమందిరం గురించి కూడా అమిత్ షా ప్రస్తావించారు. రామ జన్మభూమిలో గుడి కట్టాలన్నది 500 ఏళ్లుగా ప్రజల డిమాండ్ ఉందని, కానీ బుజ్జగింపు రాజకీయాలు, శాంతిభద్రతలను నెలకొల్పే ఉద్దేశంతో రామమందిర నిర్మాణానికి అవకాశం ఇవ్వలేదన్నారు. కానీ, ఇప్పుడు తమ ప్రభుత్వం రామ మందిరాన్ని పూర్తి చేసిందని చెప్పారు అమిత్ షా.

లోక్‌సభ ఎన్నికలకు ముందే సీఏఏ..

పౌరసత్వ (సవరణ) చట్టం (అం ం) 2019లో రూపొందించడం జరిగింది. ఈ చట్టాన్ని లోక్‌సభ ఎన్నికలకు ముందు భారతదేశం అంతటా అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని అమిత్ షా తెలిపారు. ఈ చట్టానికి సంబంధించి నియమాలు జారీ చేస్తామన్నారు. ఈ చట్టంపై ముస్లిం సమాజానికి తప్పుడు సమాచారం ఇస్తున్నారని, రెచ్చగొడుతున్నారని అన్నారు. పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్‌లలో హింసను ఎదుర్కొని భారతదేశానికి వచ్చిన వారికి పౌరసత్వం ఇవ్వడానికి మాత్రమే అం ం అమలు చేయడం జరుగుతోందన్నారు. ఈ చట్టం ద్వారా ఎవరి పౌరసత్వం హరించేది లేదని స్పష్టం చేశారు అమిత్ షా.

రెక్క ఆడితే కానీ డొక్కాడని పరిస్థితి చేనేత కార్మికులకు దుస్థితి

-కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా నేతన్నలకు మంచి రోజులు వచ్చేనా...!

-జోగులాంబ గద్వాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు తట్టే మహేష్

జోగులాంబ గద్వాల ఫిబ్రవరి 10 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);తెలంగాణ రాష్ట్రంలో చేనేత కార్మికుల జీవితాలు అగమ్య గోచరంగా మారుతున్నాయని జోగులాంబ గద్వాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తట్టే మహేష్ పేర్కొన్నారు.ఒకప్పుడు చేనేత కళాకారులుగా పేరుపొందిన నేతన్నలు ప్రస్తుతం చేనేత కార్మికులుగా పిలవబడుతున్నారు. రెక్కాడితే గాని డొక్కాడని గడ్డు పరిస్థితులలో అనుభవిస్తున్న చేనేత కళాకారులు ..,,,రాట్నం. తిరగదు ..,,,కడుపు నిండదు,,, అంటూ జీవిస్తున్న నేతన్నలు చాలీచాలని కూలీలతో పూట గడవడమే కష్టంగా మారిందని పేర్కొన్నారు. మారుతున్న జీవితాలు, చేనేత సన్నగిల్లి కడు దీనావస్థలో సంసార జీవితాలు నెట్టుకొస్తున్న నేతన్న కుటుంబాలు. జోగులాంబ గద్వాల జిల్లాలో జియో ట్యాగ్ కలిగిన రిజిస్టర్ పొందిన 3200. మగ్గాలు ఉన్నాయని, ఇందులో మగ్గం నేసేవారు ,సహాయ కార్మికులుగా అంచు పట్టేవారు, కండెలు చుట్టేవారు, ప్రతి జియో టాకు ముగ్గురు పనిచేస్తేనే ఒక మగ్గం నడుస్తుంది. దాదాపు చేనేత మగ్గాలు నేస్తూ జీవనం గడుపుతున్న 12వేల కుటుంబాలు జిల్లాలో నివసిస్తున్నారన్నారు. దాదాపు చేనేత కార్మికుల సంఖ్య 30 వేల వరకు ఉన్నారని అంచనా. ఇందులో 90 శాతం చేనేత కార్మికులు చాలీచాలని కూలీలతో జీవిస్తున్నారని, కార్మికులు వాపోతున్నారు. మన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత కళాకారులకు కార్మికులకు అండగా ఉండి వారి కష్టాలను తీరుస్తారని, వ్యవసాయ రంగం తర్వాత రెండవ స్థానంలో ఉన్న చేనేత రంగాన్ని ఆదుకుంటారని, గత ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు యధావిధిగా కొనసాగిస్తూ, మరిన్ని సంక్షేమ పథకాలు చేనేత కార్మికుల కొరకు ప్రవేశపెట్టి ఆదుకోవాలని చేనేత కళాకారులుగా నూతన కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉండాలంటే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత, జౌళి శాఖకు మరిన్ని నిధులు కేటాయించి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వివిధ సంక్షేమ పథకాలు మంజూరు చేసి వాటిని అమలుపరిచి చేనేత కళాకారులను ఆదుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తట్టే మహేష్ విజ్ఞప్తి చేసారు.

దిగాల్సిన చోట బస్సు ఆపలేదని కండక్టర్‌ను చెప్పుతో కొట్టిన మహిళ

హైదరాబాద్ ఫిబ్రవరి 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: బస్సుల్లో ఆర్టీసీ సిబ్బందిపై దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. రెండు వారాల క్రితం ఎల్బీ నగర్‌లో చిల్లర ఇవ్వమని అడిగినందుకు ఓ మహిళా ప్రయాణికురాలు కండక్టర్‌ను కాలితో తన్నిన విషయం తెలిసిందే. తాజాగా తాను దిగాల్సిన చోట బస్సు ఆపలేదని ఆగ్రహించిన ఓ మహిళ కండక్టర్‌ను చెప్పుతో కొట్టింది. శివరాంపల్లి వీకర్ సెక్షన్ కాలనీకి చెందిన ప్రసన్న.. బస్సులో శివరాంపల్లి వద్ద ఓ మహిళ ఎక్కింది. ఆమె హైదర్‌గూడ కల్లు కంపౌండ్ ప్రాంతంలో దిగాల్సి ఉండగా బస్సు అత్తాపూర్‌లో దిగింది. అయితే మళ్లీ వెనక్కి వెళ్లేందుకుగాను రోడ్డు దాటి మెహదిపట్నం నుంచి ఉప్పల్ వెళుతున్న 300 నంబర్ బస్సు ఎక్కింది. సుమారు 200 మీటర్ల దూరంలో ఉన్న బస్టాప్‌లో దిగేందుకు ప్రయత్నించగా కండక్టర్ ముత్యాల నర్సింహ ఆమెను ఎక్కడ దిగాలని అడిగారు. దీంతో ఆగ్రహానికి లోనైన ప్రసన్న మహిళలకు ఉచితంగా బస్సులు ఎందుకు నడుపుతున్నారంటూ.. ఆయనను చెప్పుతో కొట్టింది. తోటి ప్రయాణికులు ఆమెను అడ్డుకుని బస్సును రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు. అయితే బస్సు పీఎస్ వద్ద ఆగగానే ఆమె అక్కడి నుంచి పరారైంది. కండక్టర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఏపిలో జగన్ ది విధ్వంసకర పాలనే -పురంధేశ్వరి

అమరావతి, ఫిబ్రవరి 10: ఏపీలో విధ్వంసకర, విద్వేషపూరిత, కక్షపూరిత పరిపాలన సాగుతోందని, అందుకే . ఒక్క పెట్టుబడి కూడా రాష్ట్రానికి రాలేదని బీజేపీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి అన్నారు. కృష్ణా జిల్లా క్రోసూరు గ్రామంలో జరిగిన గావ్ చలో కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, పరిశ్రమలు రాకపోవడంతో ఇక్కడ పిల్లలకు ఉపాధి లేకుండా పోయింది..

రాష్ట్రంలో, గ్రామాల్లో అంతర్గత రహదారులు బాగుండడంలేదన్నారు.. కేంద్ర ప్రభుత్వం నిర్మించిన రహదారులు మాత్రమే సవ్యంగా, బ్రహ్మాండంగా ఉన్నాయి.. కానీ, ఆ రోడ్లను దిగితే.. చాలా దారుణమైన పరిస్థితులు ఉన్నాయన్నారు.. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి గ్రామాల అభివృద్ధికి ఇచ్చిన నిధులు పక్కదారి పట్టించింది అని ఆరోపించారు.. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో కనీసం రోడ్ల నిర్మాణం కూడా చేయలేని దుస్థితిలో ఉంది.. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు టిడ్కో ఇల్లు ఇవ్వకుండా ప్రజలను మోసం చేసింది. నిరుద్యోగులను కూడా ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు.. రాష్ట్రంలో ఆక్వా రైతులను కూడా మభ్యపెట్టి విద్యుత్ చార్జీలను తగ్గిస్తామని చెప్పి మోసం చేసిన విషయాన్ని గుర్తు చేశారు.. మద్యపానం నిషేధం అని చెప్పి.. నేడు అధిక రేట్లకు మద్యాన్ని పారిస్తున్నారు అంటూ దుయ్యబట్టారు దగ్గుబాటి పురంధేశ్వరి..అంతకు ముందు ఆమె ఆ గ్రామంలో పర్యటించారు.. రైతులతో ఆమె కొంత సేపు మాట్లాడారు కేంద్ర పథకాలు అందుతున్నాయా అని వారిని అడిగి తెలుసుకున్నారు..

సీఎం రేవంత్‌వి బుడ్డర్‌ఖాన్ మాటలు: కేటీఆర్

హైదరాబాద్, ఫిబ్రవరి 10: తెలంగాణ సర్కారు ఇవాళ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ నిరాశజనకంగా ఉందని రాష్ట్ర మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. సికింద్రాబాద్‌లో శనివారం జరిగిన సనత్‌నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుకు రూ.1.25 లక్షల కోట్లు అవసరమవుతాయని, కానీ బడ్జెట్‌లో మాత్రం కేవలం రూ.53 వేల కోట్ల మాత్రమే కేటాయించారని కేటీఆర్ విమర్శించారు.

సీఎం రేవంత్‌రెడ్డి బుడ్డర్‌ఖాన్‌లా మాట్లాడుతున్నాడని ఆయన ఎద్దేవా చేశారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని రేవంత్ రెడ్డి చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.

ప్రతి కరెంటు మీటర్‌కు 200 యూనిట్లకు ఉచిత విద్యుత్ ఇవ్వకపోతే పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని కేటీఆర్ హెచ్చరించారు. తెలంగాణ జల హక్కులను కృష్ణాబోర్డుకు అప్పగించడాన్ని నిరసిస్తూ 13న నల్లగొండలో పెద్ద ఎత్తున సభ నిర్వహిస్తున్నామని చెప్పారు.

కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు.. బడ్జెట్‌కు పొంతనే లేదు.. : బండి సంజయ్

హైదరాబాద్, ఫిబ్రవరి 10: కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు, ప్రవేశపెట్టిన బడ్జెట్ కు అసలు పొంతనే లేదని కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ అన్నారు. తెలంగాణ అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఎంపీ బండి సంజయ్ స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ సాక్షిగా బీసీలను మోసం చేసిందన్నారు. అలాగే బడ్జెట్ లో విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించారని.. వారు ఇచ్చిన హామీలు అమలు కావాలంటే రూ.5 లక్షల కోట్లు అవసరం అని బండి చెప్పుకొచ్చారు. ఈ రోజు ప్రవేశపెట్టిన బడ్జెట్‌తో ఇచ్చిన హామీలు నెరవేర్చలేమని.. కాంగ్రెస్ నాయకులు చేతులెత్తేసిందని తీవ్ర ఆరోపణలు చేశారు.

ఈనెల 12న జాతీయ అప్రెంటిస్ షిప్ మేళా

సంగారెడ్డి, ఫిబ్రవరి 10: (నేటినిజం ప్రతినిధి):ఐటిఐ పూర్తిచేసిన అభ్యర్థులకు ఈ నెల 12న పటాన్చెరు ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో ఉదయం 9:30 గంటలకు జాతీయ అప్రెంటిస్ షిప్ మేళ నిర్వహించనున్నట్లు పటాన్చెరు ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపల్ ఎన్. శ్రీనివాస్ శనివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రముఖ కంపెనీల ప్రతినిధులు ఈ జాతీయ మెగా అప్రెంటిస్ షిప్ మేళా లో పాల్గొననున్నట్లు తెలిపారు.

ఆసక్తి గల అర్హులైన అభ్యర్థులు www.apprenticeshipindia.gov.iఅ ని వెబ్సైట్లో తమ పేరు నమోదు చేసుకునిఅప్రెంటిస్ షిప్ మేళాకు హాజరుకావాలని సూచించారు.

అభ్యర్థులు తమ రెజ్యూమ్/ బయోడేటా ఫారం, అప్రెంటిస్ షిప్ రిజిస్ట్రేషన్ కాపీ, ఎస్ఎస్సి, ఐటిఐ మెమోలు, ఎన్ టి సి సర్టిఫికెట్స్, ఆధార్, పాన్ కార్డ్ జిరాక్స్ ప్రతులు, కుల ధ్రువీకరణ పత్రం, రెండు ఫోటోలతో అప్రెంటిస్ షిప్ మేళ కు హాజరుకావాలని కోరారు.

ఇట్టి అవకాశాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని, సమాచారం కొరకు అప్రెంటిస్ షిప్ అడ్వైజర్ ను ఫోన్ నెంబర్ 630468 3374 లో సంప్రదించవచ్చని సూచించారు.

పొత్తులపై ఎలాంటి కామెంట్లు చేయొద్దు.. పవన్

అమరావతి, ఫిబ్రవరి 10:జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఎన్నికల పొత్తులపై కీలక వ్యాఖ్యలు చేశారు.. పొత్తులపై ఎలాంటి కామెంట్లు చేయొద్దని కేడర్ కు సూచించారు.. పొత్తులపై పార్టీ విధానాలకు భిన్నంగా వ్యాఖ్యానాలు వద్దన్న ఆయన.. జనహితానికీ, రాష్ట్ర సమగ్ర అభివృద్ధికే ప్రథమ ప్రాధాన్యం ఇస్తుంది జనసేన పార్టీ అని స్పష్టం.. విస్తృతమైన రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకునే పొత్తులపై చర్చలు జరుగుతున్నాయి.

ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం పొత్తుల దిశగా ముందుకు వెళ్తున్నామన్నారు.. ప్రస్తుతం పొత్తులకు సంబంధించి చర్చలు కొనసాగుతున్నాయి. ఈ సమయంలో పార్టీ నాయకులు భావోద్వేగాలతో ఎలాంటి వ్యాఖ్యానాలు చేయవద్దని సూచించారు. పార్టీ విధానాలకు భిన్నమైన అభిప్రాయాలూ ప్రచారం చేయవద్దని సూచించారు పవన్.. ఇటువంటి ప్రకటనల వల్ల రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలిగినట్టు అవుతుందన్న ఆయన.. ఇందుకు సంబంధించిన అభిప్రాయాలూ, సందేహాలు ఏమైనా ఉంటే రాజకీయ కార్యదర్శి పి.హరిప్రసాద్ దృష్టికి తీసుకురావాలన్నారు.. తద్వారా మీ ఆలోచనలు, భావోద్వేగాలు పార్టీకి చేరుతాయి.

పొత్తులపై పార్టీ విధానాలకు భిన్నంగా ప్రకటనలు చేసే నాయకుల నుంచి వివరణ తీసుకుంటున్నామన్నారు. పొత్తుకు విఘాతం కలిగించాలని ఎవరు ప్రయత్నించినా వారిని ప్రజలు గమనిస్తూనే ఉంటారన్నారు. ప్రజలు స్థిరత్వాన్ని కాంక్షిస్తున్నారు. ఈ సమయంలో పార్టీ శ్రేణులంతా అప్రమత్తంగా ఉండాలన్నారు.

సింగరేణి పీఆర్వో శ్రీకాంత్‌కు జర్నలిజంలో డాక్టరేట్.. అభినందనలు తెలిపిన సీపీఆర్వో సురేష్

హైదరాబాద్, ఫిబ్రవరి 10: సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ప్రజా సంబంధాల అధికారి శ్రీరాముల శ్రీకాంత్ కు నిజామాబాద్ లోని తెలంగాణ విశ్వవిద్యాలయం డాక్టరేట్ ను ప్రకటించింది. రోల్ ఆఫ్ సోషల్ మీడియా ఇన్ సోషల్ అండ్ పొలిటికల్ మూమెంట్స్- ఏ కేసు స్టడీ ఆఫ్ తెలంగాణ మూమెంట్ అన్న అంశంపై ఇష్లూ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రాజారాం పర్యవేక్షణలో శ్రీకాంత్ పరిశోధన చేశారు.

సామాజిక, రాజకీయ ఉద్యమాల్లో సోషల్ మీడియా బలమైన పాత్ర పోషిస్తోందని.. ముఖ్యంగా తెలంగాణ ఉద్యమంలోనూ సోషల్ మీడియా పాత్ర ఎక్కువగా ఉందన్న విషయాన్ని తన పరిశోధన పత్రంలో సమర్పించారు. ఎక్స్టర్నల్ ఎగ్జామినర్ గా ఉస్మానియాకు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ టి.సతీష్ వైవా వాయిస్ ని నిర్వహించి డాక్టరేట్ ప్రదానం చేశారు.

కరీంనగర్ జిల్లా కాపువాడకు చెందిన రిటైర్డు బీఎస్ఎన్ఎల్ అధికారి శ్రీరాముల మల్లేషం దేవికల కుమారుడైన శ్రీకాంత్ ఉన్నత చదువులు చదివారు. ఎమ్మెస్సీ(ఎలక్ట్రానిక్స్), ఎంబీఏ, ఎంసీజే, ఎంఎస్ డబ్ల్యు పూర్తి చేశారు. యూజీసీ నెట్ లెక్చర్షిప్ నకు క్వాలిఫై అయ్యారు. ఆయన సబ్ ఎడిటర్ గా ప్రముఖ పత్రికలో ఏడేళ్ల పాటు, అలాగే కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో హైదరాబాద్ లో జూనియర్ గ్రేడ్ ఐఐఎస్ అధికారిగా మూడేళ్ల పాటు సేవలందించారు.

గత ఎనిమిదేళ్లుగా సింగరేణి కాలరీస్ లో వెల్ఫేర్ ఆఫీసర్ గా, పర్సనల్ అధికారిగా, ప్రస్తుతం హైదరాబాద్ లో కంపెనీ ప్రజా సంబంధాల అధికారిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. శ్రీకాంత్ కు జర్నలిజంలో డాక్టరేట్ ప్రకటించడంపై జీఎం(కో ఆర్డినేషన్), చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ అధికారి ఎం.సురేష్ అభినందనలు తెలిపారు. సింగరేణిలో ప్రజా సంబంధాలను మరింత మెరుగు పరిచేందుకు తన పరిశోధన అనుభవాన్ని ఉపయోగించాలన్నారు.

ఆరు గ్యారెంటీలను వందరోజుల్లో అమలు చేయకపోతే వదిలిపెట్టం : తలసాని శ్రీనివాస్‌యాదవ్

హైదరాబాద్, ఫిబ్రవరి 10: ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వందరోజుల్లో అమలు చేయకపోతే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తామని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం సికింద్రాబాద్ లోని మహబూబ్ కాలేజీ ఎస్‌వీఐటీ ఆడిటోరియంలో నిర్వహించిన సనత్ నగర్ నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ పార్టీ విజయోత్సవ సభలో ఆయన మాట్లాడారు.కేవలం అధికారం లోకి రావాలనే ఆలోచనతో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా, రూ.4 వేల పెన్షన్ , ధాన్యానికి బోనస్ వంటి అనేక ఆచరణ సాధ్యం కాని హామీలను ఇచ్చిందని ఆరోపించారు. కాంగ్రెస్ హామీలు వాటిని అమలు చేయాలంటే వారి జీవితకాలం సమయం కూడా సరిపోదని విమర్శించారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రతిపక్ష పార్టీ పై అర్థరహితమైన విమర్శలు చేస్తూ హామీల నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు.

వంద రోజుల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే వదిలిపెట్టే ప్రసక్తే లేదని వెల్లడించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసి దేశానికే ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. ఈ సభకు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్, మాజీ హోమంత్రి మహమూద్ అలీ, ఎమ్మెల్యేలు మాగంటి గోపినాద్, దానం నాగేందర్, ముఠా గోపాల్, పాడి కౌశిక్ రెడ్డి పాల్గొన్నారు.

ఇది తెలంగాణ పునర్నిర్మాణ బడ్జెట్ : మంత్రి పొంగులేటి

హైదరాబాద్, ఫిబ్రవరి 10: సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణను పునర్నిర్మించే విధంగా ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ఉందని రెవన్యూ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తెలంగాణలో పదేళ్ల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క తొలిసారి ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలా ఉందన్నారు. ఆర్థిక పరిస్థితి గందరగోళంగా ఉందని, ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో జాగ్రత్తగా ఆదాయ, వ్యయాలను ఆకలింపు చేసుకుంటూ ప్రజలకు ఏది అవసరమో దాన్ని గుర్తించి బడ్జెట్ ప్రవేశపెట్టిందన్నారు. అభివృద్ధి సంక్షేమానికి సమప్రాధాన్యత ఇచ్చిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకు అవసరమైన బడ్జెట్‌ను కేటాయించిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇళ్లు లేని వారికి ఇంటి స్థలం, స్థలమున్నవారికి ఇంటి నిర్మాణానికి రూ.5లక్షల సాయం అందించడానికి బడ్జెట్‌లో రూ.7,740 కోట్ల ప్రతిపాదించడం సంతోషకరమన్నారు.

అనాధ విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్ళ పంపిణీ...

కరీంనగర్, ఫిబ్రవరి 10: (నేటినిజం ప్రతినిధి) కరీంనగర్ పట్టణం తీగలగుటపల్లిలోని జడ్పీహెచ్ స్కూల్లో శనివారం అనాధ విద్యార్థినీలకు 11 సైకిలను ఉమెన్స్ డెవలప్మెంట్ వెల్ఫేర్ సొసైటీ అందించింది. సంస్థ చైర్మన్ జమున ఆధ్వర్యంలో పాఠశాలలో చదువుతున్న నిరుపేద , అనాధ విద్యార్థినిలకు కు దాదాపు లక్ష రూపాయల విలువ చేసే 11 సైకిలను పంపిణీ చేశారు. ఇట్టి కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

-మండల విద్యాధికారి బన్నాజి

-వాణి విద్యాలయంలో బహుమతుల ప్రధానోత్సవం

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 10: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని వాణి విద్యాలయంలో

గణతంత్ర్య దినోత్సవంలో భాగంగా నిర్వహించిన వివిధ క్రీడలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శనివారం బహుమతుల ప్రధాన కార్యక్రమం నిర్వహించారు. దీనికి మండల విద్యాధికారి బన్నాజి ముఖ్య అతిథిగా హాజరై, క్రీడల్లో రాణించిన విద్యార్థులకు బహుమతులు అందజేసి, అభినందించారు. ఈ సందర్భంగా ఎంఈవో బన్నాజి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. నైపుణ్యాలను కనబరిచి జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలన్నారు. క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుందని, ఆటలవైపు ఆసక్తి కనబరచాలని తెలిపారు. అన్ని రంగాలలో రాణిస్తూ, ఉజ్వల భవిష్యత్తుకు మార్గాలు అన్వేషించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మర్చిపోయారా?మనసు రాలేదా?..పర్యావరణానికి బడ్జెట్లో నిధులు ఏవి?

- ప్రశ్నించిన " ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ "

హైదరాబాద్ ఫిబ్రవరి 10 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: దాదాపు 3లక్షల కోట్ల ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్లో పర్యావరణ పరిరక్షణ, అభివృద్ధికి ప్రత్యేక నిధుల ప్రస్తావన లేకపోవడం శోచనీయమని ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ అధ్యక్షులు ఎస్ సి హెచ్ రంగయ్య ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు మూడు లక్షల కోట్లు ఉన్న తెలంగాణ ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్లో పర్యావరణ ఊసు లేకపోవడం చూస్తుంటే పాలకులు మర్చిపోయారా? లేక మనసు రాలేదన్న అనుమానం వస్తుందని శనివారం రంగయ్య ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

సరత్ సిటీ మాల్‌లో 'సోకు' కాస్మోటిక్స్ ప్రారంభం

హైదరాబాద్, ఫిబ్రవరి 10: భారతదేశంలో 'సోకు' కాస్మెటిక్స్ చర్మ సంరక్షణ, అలంకరణ బ్రాండ్ అధికారికంగా ప్రారంభమైంది. చర్మ సంరక్షణతో పాటు సులభంగా, సరసమైనదిగా, ప్రభావవంతంగా ఉండాలనే ఉద్దేశంతో స్థాపించబడినది. సైన్స్ ఆధారిత సహజ పదార్థాలను మిళితం చేసి బహుళ ప్రయోజనాలు గల ఉత్పత్తులను అందిస్తుంది. ఎవరికీ ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఆరోగ్యకరమైన, ప్రకాశవంతమైన చర్మమే లక్ష్యంగా పెట్టుకుంది. ఐలైనర్లు, లిప్‌స్టిక్‌లు, కాంపాక్ట్ పౌడర్‌లు, ఫేస్ వాష్‌లు, ఫేస్ మాయిశ్చరైజర్‌లు, సన్‌స్క్రీన్‌లు తదితర అనేక రకాల ఉత్పత్తులను అందిస్తోంది.

గత దశాబ్ద కాలంలో ఈ మార్కెట్ గణనీయమైన వృద్ధిని సాధించింది. 2030 నాటికి యూఎస్డీ 14.23 బిలియన్లకు చేరుకుంటుందని అంచనా ఉంది. ఇది 4.56 శాతం ఆరోగ్యకరమైన సీఏజీఆర్ ని నమోదు చేస్తుంది. సోకు ఉత్పత్తుల శాస్త్రీయ ఫార్ములేషన్లు చర్మ సంరక్షణను ప్రతిబింబిస్తాయి. ఈ బ్రాండ్ ఉత్పత్తులు ఏవీ పారాబెన్‌లు, సల్ఫేట్‌లు, సిలికాన్‌లు, థాలేట్‌లు, మినరల్ ఆయిల్ లేదా గ్లూటెన్‌ను ఉపయోగించవు. ఇవి దీర్ఘకాలిక ఉపయోగం కోసం సురక్షితంగా ఉంటాయి.

ఈ సందర్భంగా సోకు డైరెక్టర్ జగతి రెడ్డి మాట్లాడుతూ సోకు సౌందర్య సాధనాలు సంప్రదాయ చర్మ సంరక్షణ సంక్లిష్టతలను ఛేదించడమే లక్ష్యంగా పెట్టుకున్నాయన్నారు. సరళమైన పరిష్కారాలు, అందమైన ప్యాకేజింగ్ అందించడంతో ఆత్మవిశ్వాసం, స్వీయ వ్యక్తీకరణను ప్రేరేపిస్తుందని తెలిపారు. చర్మ సంరక్షణ, మేకప్ ప్రయాణం అనేది మీరు గర్వపడేలా రూపొందించబడ్డాయని తెలిపారు. సోకు కాస్మెటిక్స్ బ్రాండ్ హెడ్ ఒరూజ్ ఫరీనా మాట్లాడుతూ చర్మ సంరక్షణ, సౌందర్య సాధనాల ప్రపంచంలో ఈ సమయం ఆవశ్యకతను గుర్తించామన్నారు. అందుకే మా బ్రాండ్ బ్యూటీ సొల్యూషన్లు ఎఫ్ డీ ఏ ఆమోదించిందన్నారు. ఇవి టాక్సిన్ రహితమైనవన్నారు. స్థిరత్వం పట్ల మా నిబద్ధతకు అనుగుణంగా ఉంటాయన్నారు. ఈ చర్మ సంరక్షణ ఉత్పత్తులు అందంతో పాటు సరసమైన ధరలలో లభ్యమవుతాయని తెలిపారు. సరసమైన ధరలకే అందిస్తున్నామన్నారు

బంధన్ బ్యాంక్ మొత్తం వ్యాపారం 17% వృద్ధి చెందింది

Bandhan Bank

హైదరాబాద్, ఫిబ్రవరి 10: నాటికి మొత్తం వ్యాపారం రూ.2.33 లక్షల కోట్లుగా ఉంది? మొత్తం డిపాజిట్లు సంవత్సరానికి 15% పెరిగి రూ.1.17 లక్షల కోట్లకు చేరుకున్నాయి? మొత్తం డిపాజిట్ల లో రిటైల్ వాటా 72% గా వుంది ? అయాం నిష్పత్తి ఆరోగ్యకరమైన రీటైల్ 36.1% గా వుంది ? మొత్తం లోన్ బుక్ ఇయర్ ఆన్ ఇయర్ 19% వృద్ధితో రూ.1.16 లక్షల కోట్లకు చేరుకుందికోల్‌కతా, ఫిబ్రవరి 9, 2024: బంధన్ బ్యాంక్ 2023-24 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసిక ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. బ్యాంక్ మొత్తం వ్యాపారం 17% పెరిగి రూ.2.33 లక్షల కోట్లకు చేరుకుంది. మొత్తం డిపాజిట్లలో బ్యాంక్ రిటైల్ వాటా ఇప్పుడు 72% వద్ద ఉంది. ఈ త్రైమాసికంలో ప్రోత్సాహకర వృద్ధిని సాధించడం పంపిణీలో దాని విస్తరణ మరియు అనుకూలమైన నిర్వహణ వాతావరణం ద్వారా సాధ్యమైంది. ఈ త్రైమాసికంలో, బ్యాంక్ దేశవ్యాప్తంగా 26 శాఖలను ప్రారంభించింది. బ్యాంక్ ఇప్పుడు భారతదేశంలోని 6,250 కంటే ఎక్కువ బ్యాంకింగ్ అవుట్‌లెట్‌ల ద్వారా 3.26 కోట్ల కంటే ఎక్కువ మంది వినియోగదారులకు సేవలు అందిస్తోంది.

బంధన్ బ్యాంక్‌లో పనిచేస్తున్న మొత్తం ఉద్యోగుల సంఖ్య ఇప్పుడు 75,000 కంటే ఎక్కువ.ఆర్థిక సంవత్సరం 2024 మూడవ త్రైమాసికంలో, బ్యాంక్ డిపాజిట్ బుక్ మునుపటి సంవత్సరం సంబంధిత త్రైమాసికంతో పోలిస్తే 15% పెరిగింది. మొత్తం డిపాజిట్ బుక్ ఇప్పుడు రూ.1.17 లక్షల కోట్లు కాగా, మొత్తం అడ్వాన్సులు రూ.1.16 లక్షల కోట్లు. కరెంట్ ఖాతా మరియు పొదుపు ఖాతా (అయాం) నిష్పత్తి మొత్తం డిపాజిట్ పుస్తకంలో ఆరోగ్యకరమైన రీతిలో 36.1% గా వుంది. బ్యాంక్ స్థిరత్వానికి సూచిక అయిన క్యాపిటల్ అడిక్వసీ రేషియో (అంఖీ) 19.8% వద్ద ఉంది, ఇది నియంత్రణ అవసరం కంటే చాలా ఎక్కువ.ఈ ఫలితాలపై ఎండి ఉ సీఈఓ చంద్ర శేఖర్ ఘోష్ మాట్లాడుతూ, " గత కొద్ది సంవత్సరాలుగా మూడవ త్రైమాసికం ఎల్లప్పుడూ బ్యాంకుకు వృద్ధి దశగా ఉంది. త్రైమాసికం ప్రారంభంలో, బ్యాంక్ కోర్ బ్యాంకింగ్ సిస్టమ్ (అబా) మైగ్రేషన్ జరిగింది. కొత్త వ్యవస్థతో, వ్యాపార వృద్ధిలో మరింత ఊపందుకోవచ్చని మేము విశ్వసిస్తున్నాము. బ్యాంక్ తన కస్టమర్లందరికీ వారి అవసరాలకు తగిన ఉత్పత్తులు మరియు సేవల ద్వారా సేవలందించేందుకు కట్టుబడి ఉంది. దేశవ్యాప్తంగా మరింత మంది జనాభాను చేరుకోవడానికి మేము పంపిణీ విస్తరణ అవకాశాలను చురుకుగా మూల్యాంకనం చేయడం కూడా కొనసాగిస్తాము..." అని అన్నారు. బ్యాంక్ స్థిరంగా వృద్ధి చెందుతుంది మరియు రూఓఇ లోన్‌లు, గోల్డ్ లోన్‌లు, పర్సనల్ లోన్‌లు మరియు ఆటో లోన్‌లు వంటి ఇతర ఉత్పత్తుల శ్రేణులలో దాని పోర్ట్‌ఫోలియో వృద్ధిని కొనసాగిస్తుంది. బ్యాంక్ ఇటీవలే కమర్షియల్ వెహికల్ లెండింగ్ మరియు వ్యాపారాల కోసం ఆస్తిపై లోన్ వంటి కొత్త వర్టికల్స్‌ను కూడా ప్రారంభించింది, రాబోయే త్రైమాసికాల్లో లోన్ పుస్తకం మరింత వృద్ధి చెందడానికి సహాయపడుతుంది.

ఇది అంకెల గారడి బడ్జెట్ : తెలంగాణ ఎమ్మెల్యేల ఆరోపణ

హైదరాబాద్, ఫిబ్రవరి 10: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ఎమ్మెల్యేలు భిన్నభిప్రాయాలు వ్యక్తం చేశారు. శనివారం అసెంబ్లీలో 2014 తెలంగాణ బడ్జెట్‌ను మంత్రి భట్టీ విక్రమార్క ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్‌పై ఎమ్మెల్యేలు మాట్లాడారు.

బడ్జెట్ నిరాశ పరిచింది : ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి

బడ్జెట్ ఒక రాజకీయ ప్రసంగం లా ఉందని బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. అన్ని వర్గాల ప్రజలను నిరాశ పరిచిందని, కేవలం అంకెల గారడీల మాదిరి ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశ పెట్టలేదని, రాష్ట్ర ప్రభుత్వం ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశ పెట్టిందా అని ప్రశ్నించారు. ఇందిరమ్మ ఇండ్లు నియోజక వర్గానికి 3,500 ఇండ్లకు 20 వేల కోట్లు కావాలి. బడ్జెట్లో పెట్టింది రూ. 7 వేల కోట్లు మాత్రమేనని విమర్శించారు. 30 లక్షల మంది నిరుద్యోగ యువతకు భృతి ఎప్పటి నుంచి ఇస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలు బారెడు. బడ్జెట్ మాత్రం మూరెడుగా ఉందని విమర్శించారు.

ఇచ్చిన హామీలు అమలు చేయడానికి మీ వెంట పడుతాం : పాయల్ శంకర్

దేశానికి వెన్నముక అయిన రైతుకు బడ్జెట్లో సరైన ప్రాధాన్యత ఇవ్వలేదని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. బడ్జెట్లో రెండు లక్షల రూపాయల రైతుల రుణ మాఫీ ప్రస్తావన లేదని ఆరోపించారు. బీసీలకు తగినంత కెటాయించలేదని, గొల్ల, కుర్మలకు నిధుల విడుదల్లో స్పష్టత లేదని అన్నారు.

వాస్తవికతకు దగ్గరగా బడ్జెట్ : ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

కాంగ్రెస్ వాస్తవికతకు దగ్గరగా బడ్జెట్ ప్రవేశపెట్టింది. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు హామీలకు కూడా బడ్జెట్ కేటాయించిందని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. వాస్తవంగా సాగు చేస్తున్న భూమికి మాత్రమే రైతు బంధు ఇవ్వాలని అన్నారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాట్లు మంచి పరిణామమని పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ పథకం పరిమితి రూ.10 లక్షలకు పెంచడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా బడ్జెట్‌పై ఎమ్మెల్యే ఎన్నం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ బడ్జెట్ పారదర్శకతకు నిదర్శనమని అన్నారు. వాస్తవాలను చెప్పి ప్రజా పరిపాలన చేయడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. పర్గి ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలకు అధిక నిధులు కేటాయించిందని అన్నారు. బడ్జెట్లో గ్రామ పంచాయతీలకు, అర్బన్ డెవలప్‌మెంట్‌కు మూసీ రివర్ ప్రాజెక్ట్, విద్య, వైద్య రంగానికి ప్రాధాన్యతను ఇచ్చిందన్నారు.

ఎఫ్ .ఎల్ .సి. ని పరిశీలించిన ప్రత్యేక పరిశీలకులు

మురళీ మోహన్ డిప్యూటీ సీఈవో తెలంగాణ

హైదరాబాద్, ఫిబ్రవరి 10: పార్లమెంట్ ఎన్నికల సమీపిస్తున్న వేళ అధికార యంత్రాంగం అంతా ఎన్నికలకు సిద్ధమవుతుంది. పార్లమెంటు ఎన్నికల నిర్వహణలో భాగంగా శనివారం నాడు ఎఫ్. ఎల్. సి. ని ప్రత్యేక పరిశీలకులు మురళీ మోహన్ డిప్యూటీ సీఈఓ తెలంగాణ పరిశీలించారు .పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు .వివిధ రికార్డులు పరిశీలించారు. ఈవీఎంలు ,సి యు ,బి యు, వివి ప్యాట్ లను పరిశీలించారు. ప్రత్యేక ఇంజనీర్లను ఈవీఎం, సి యు ,బి యు , వివి ప్యాట్ ల సమస్యలు పరిష్కారాల గురించి అడిగి తెలుసుకున్నారు. పరిశీలకునీ వెంట, అదనపు కలెక్టర్ రమేష్, మెదక్ ఆర్డీఓ అంబ దాసు రాజేశ్వర్ ,జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఎలక్షన్ సూపర్డెంట్ హర్దిప్ సింగ్ , తహశీల్దార్ శ్రీనివాస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఖమ్మంలో ఘనంగా ఎండి.ముస్తఫా పుట్టినరోజు వేడుకలు

ఖమ్మం, ఫిబ్రవరి 10:(నేటినిజం ప్రతినిధి): ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎండి ముస్తఫా శనివారం పుట్టినరోజు సందర్భంగా స్థానిక 57 డివిజన్లో తలసీమ పిల్లలకు రక్తదాన శిబిరం, కంటి వైద్య పరీక్షలు, దంత వైద్య పరీక్షలు ఉచితంగా పేద ప్రజలకు తన పుట్టినరోజు సందర్భంగా శనివారం శ్రీశ్రీ హోటల్ పక్కన ముస్తఫా డివిజన్లో నిర్వహించడం జరిగింది. అదేవిధంగా సెంట్ మేరీ స్కూల్ పిల్లలకు ఉచితంగా దంత వైద్య పరీక్ష, అన్నదాన కార్యక్రమం తన సొంత ఖర్చులతో శనివారం నిర్వహించారు. ఇలా ప్రజాసేవ చేయటం తనకు ఎంతో ఆనందాన్ని ఎండి.ముస్తఫా ఈ సందర్భంగా తెలియజేశాడు. భవిష్యత్తులో తన డివిజన్ నే కాకుండా వేరే డివిజన్ ప్రజలకు కూడా ఇలా ఉచిత ప్రజాసేవ, వైద్య సేవలు ఉచితంగా అందరికీ అందిస్తానని ఈ సందర్భంగా ముస్తఫా హామినిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ డివిజన్ నాయకులు ముస్తఫా ఆయన సతీమణి 57వ డివిజన్ కార్పొరేటర్ రఫీదా బేగం డివిజన్ నాయకులు ప్రవంత్ దేవకి స్టాలిన్, ప్రసాద్, శ్రీను, సుభాన్, మౌలాల, నజీర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని మోదీ భక్తి ఉద్యమం నడిపారు: అమిత్ షా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:అయోధ్యలో రామ్‌లల్లా ప్రాణప్రతిష్ట అంశంపై ఇవాళ లోక్‌సభలో స్వల్ప కాలిక చర్చ జరిగింది. ఆ చర్చలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా మాట్లాడారు. విష్ణు సంప్రదాయం ప్రకారమే ప్రధాని మోదీ .. అయోధ్య రామ ప్రతిష్టలో పాల్గొన్నట్లు మంత్రి వెల్లడించారు.

ప్రాణప్రతిష్ట వేడుక కోసం ప్రధాని మోదీ 11 రోజుల ఉపవాసం పాటించినట్లు చెప్పారు. ఆ సమయంలో ఆయన కేవలం కొబ్బరి నీళ్లు మాత్రమే తీసుకున్నట్లు వెల్లడించారు. విభిన్న భాషల్లో ఆయన రామభజన చేశారని, ఆ సమయంలో దేశవ్యాప్తంగా భక్తి ఉద్యమాన్ని నడిపించారని, కానీ ప్రాణప్రతిష్ట కార్యక్రమాన్ని రాజకీయం చేయలేదని అమిత్ షా తెలిపారు. రామ జన్మభూమి ఉద్యమ సమయంలో జైశ్రీరామ్ అని నినాదాలు చేశామని, ఇప్పుడు ఆలయాన్ని మూర్తిగా నిర్మించామని, అందుకే ఇప్పుడు జైసియా రామ్ అనాలన్నారు. ప్రధాని మోదీ నేతృత్వంలోనే ఈ భక్తి యాత్ర సాగిందన్నారు.

ఆగస్టు 5వ తేదీన అయోధ్యపై తీర్పు వచ్చిన తర్వాత దేశంలో అల్లర్లు జరుగుతాయని చాలా మంది టెన్షన్‌కు గురయ్యారని, ఆలయం నిర్మాణ సమయంలోనూ ఇలాగే ఆలోచించారని, కానీ మోదీ సర్కార్ చాలా శాంతియుతంగా ఆ కార్యక్రమాలను నిర్వహించినట్లు చెప్పారు. సుప్రీంకోర్టు ఆగస్టు 5వ తేదీన ఇచ్చిన తీర్పును మనం గౌరవించాలన్నారు. అయోధ్యలో మందిర నిర్మాణం కోసం హిందూ సమాజం చాన్నాళ్లు పోరాడిందన్నారు.

కేవలం రామమందిరాన్నే కాదు.. రామ సేతను కూడా ప్రధాని మోదీ నిర్మించారన్నారు. సుమారు 330 ఏళ్ల న్యాయపోరాటం తర్వాత రామ్‌లల్లా చివరకు తన నివాస స్థానానికి చేరినట్లు షా పేర్కొన్నారు. ప్రతి మతం, ప్రతి భాషలో రామాయణం ఉందన్నారు. షేక్ సదుల్లా మాష్‌కు చెందిన రామయన్ యే మాషి కూడా ఉందన్నారు. రాముడు లేదా రామచరిత్ర లేకుండా ఈ దేశాన్ని ఊహించలేమని షా అన్నారు. జనవరి 22వ తేదీ భవిష్యత్తు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు.

నేమ్ ఛేంజింగే కానీ.. గేమ్ ఛేంజింగ్ గవర్నమెంట్ కాదు : కవిత

హైదరాబాద్, ఫిబ్రవరి 10: కాంగ్రెస్ ప్రభుత్వం పాత పేర్లను మార్చి కొత్త పేర్లు పెడతామంటున్నదే తప్ప.. ప్రగతి గేర్లను మార్చడం లేదని నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. మండలి ఆవరణలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ తో కలిసి ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడారు. ఇది కేవలం నేమ్ ఛేంజింగ్ గవర్నమెంటే కానీ గేమ్ ఛేంజింగ్ గవర్నమెంట్ కాదన్న విషయం బడ్జెట్‌ను చూస్తేనే అర్థమవుతుందన్నారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పేరిట ఆడబిడ్డల వివాహాలకు కేసీఆర్ ప్రభుత్వం రూ.లక్ష చొప్పున అందించేదని, దానికి అదనంగా తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, బడ్జెట్‌లో దానికి నిధులు కేటాయించకపోవడమే కాకుండా.. కనీసం ప్రస్తావించలేదని మండిపడ్డారు.

ఆశా వర్కర్ల జీతాలను రూ.18వేలకు పెంచి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని హామీ ఇచ్చినా బడ్జెట్‌లో ప్రస్తావించకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వం చిత్తశుద్ధిని బడ్జెట్ ద్వారా నిరూపించుకోలేకపోయిందన్నారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం కేటాయింపులు చేయకుండా కేవలం గత ప్రభుత్వాన్ని విమర్శించడానికే బడ్జెట్ పరిమితమైందన్నారు. మధ్యంతర బడ్జెట్‌లో ప్రజలు చాలా ఆశించారని, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుకు దారి చూపిస్తుందని భావించామని తెలిపారు. కానీ, మధ్యంతర బడ్జెట్ తీవ్రంగా నిరాశపరిచిందని స్పష్టం చేశారు. కేటాయింపులు ముఖ్యం కాదని, ప్రభుత్వ ధృక్పథం బడ్జెట్‌ను సూచిస్తున్నదని చెప్పారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పేర్కొన్న అంశాలకు బడ్జెట్‌లో కేటాయింపులు చేయలేదని స్పష్టం చేశారు.

మైనారిటీ సంక్షేమానికి సంబంధించి ప్రభుత్వం చాలా మాటలు మాట్లాడిందని, ఇమామ్‌లకు, మౌజమ్‌లకు రూ.10వేలు ఇస్తామని, పిల్లల కోసం తౌఫే తాలిమ్‌ను మొదలుపెడుతామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో చెప్పినా బడ్జెట్‌లో విస్మరించిందని విమర్శించారు. మైనారిటీ సంక్షేమానికి కేవలం రూ.2వేలకోట్లు మాత్రమే కేటాయించడమేంటని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో చెప్పిన సూక్ష్మస్థాయి హామీల అమలు ప్రస్తావన బడ్జెట్‌లో లేకపోవడం ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని స్పష్టమవుతోందని తెలిపారు. పేర్లు, చిహ్నాలు మార్చడానికి ఇచ్చిన ప్రాధాన్యత హామీల అమలుకు కేటాయింపులు చేపట్టడానికి ప్రభుత్వం ఇవ్వలేదని మండిపడ్డారు. కాగా, కేసీఆర్ హయాంలో ఒక్క నిమిషం కూడా విద్యుత్ కోత లేకపోయేదని.. కానీ, ఇప్పుడు హైదరాబాద్ పట్టణంలోనే ప్రతి రోజూ 3-4 గంటల పాటు కరెంటు పోతుందని విమర్శించారు.

క్రీడా సంబురాలు విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపుతాయి

- జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి కొండపల్లి శ్రీరామ్

- ఆకట్టుకున్న స్మార్ట్ కిడ్జ్ విద్యార్థుల నృత్యాలు

ఖమ్మం, ఫిబ్రవరి 10:(నేటినిజం ప్రతినిధి): క్రీడా సంబురాలు విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపి నిత్యం చురుకుగా ఉంచుతాయని జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి కొండపల్లి శ్రీరామ్ తెలిపారు. స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాల క్రీడా ప్రాంగణంలో శనివారం స్మార్ట్ కిడ్జ్ పాఠశాల క్రీడా సంబురాల బహుమతి ప్రధానోత్సవ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కొండపల్లి శ్రీరామ్ మాట్లాడుతూ.. .విద్యార్థులు చదువుల్లో చురుకుగా ఉండడానికి క్రీడలు దోహదపడుతున్నాయని తెలిపారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించేలా ప్రోత్సహించాలని కోరారు. తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుకే పరిమితం చేయకుండా క్రీడా, సాంస్కృతిక అంశాల్లోనూ ప్రోత్సహించాలని తెలియజేశారు. స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో ప్రతి సంవత్సరం స్పోర్ట్స్ మీట్ పెట్టి క్రీడల్లో ప్రోత్సహించడం అభినందనీయమని శ్రీరామ్ పేర్కొన్నారు.

పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ... విద్యార్థులను చదువుకే పరిమితం చేయకుండా వారిలోని జిజ్ఞాసను పెంచేందుకు క్రీడా, సాంస్కృతిక, వైజ్ఞానిక, అంశాల్లో తర్ఫీదీ స్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. సభా అనంతరం క్రీడా పోటీల్లో విజేతలకు ముఖ్య అతిథి కొండపల్లి శ్రీరామ్ బహుమతి ప్రధానం చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అందరినీ అలరించాయి.

కృష్ణవేణి పాఠశాలలో హరిత దినోత్సవం

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 10: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని కృష్ణవేణి పాఠశాలలో శనివారం

హరిత విప్లవ పితామహుడు ఎంఎస్ స్వామినాథన్ కి భారత రత్న ప్రదానం చేస్తునట్టు తెలిసిన శుభ సందర్భాన్ని పురస్కరించుకుని హరిత దినోత్సవాన్ని ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. గ్రీన్ డేను జరుపుకోవడానికి వివిధ రకాల ఆకుపచ్చ రంగులలో దుస్తులు ధరించారు. ఈ వేడుక విద్యార్థులకు ఆకుపచ్చ రంగు ప్రత్యేకతపై ఆచరణాత్మక అనుభవాన్ని అందించింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సన్నిది

వేంకట కృష్ణ మాట్లాడుతూ ఆకుపచ్చ రంగు యొక్క ప్రాముఖ్యతను పిల్లలకు అర్థం చేసుకోవడం, భూమి గురించి అవగాహన కల్పించడం, చుట్టూ ఉన్న పచ్చదనాన్ని ఆదరించడం ఈ రోజు యొక్క ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ విద్యార్థులు, నర్సరీలోని చిన్న పిల్లలు, ఉపాధ్యాయులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

స్వామి వివేకానంద జాతీయ పురస్కారానికి కొమురవెల్లి భూమేశ్ ఎంపిక

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 10: (నేటినిజం ప్రతినిధి): జననీ జన్మభూమి స్టూడెంట్స్ సూసైడ్స్ అండ్ క్రైమ్స్ ఎరాడికేషన్ సొసైటీ (జెజెఎస్)ని 2016లో స్థాపించి రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు, యువత ఆత్మహత్యల నిర్మూలన కోసం కృషి చేస్తున్న ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కొమురవెల్లి భూమేశ్ ను బహుజన సాహిత్య అకాడమీ ఈ సంవత్సరం 2024లో జాతీయ అవార్డ్ కు ఎంపిక చేసింది. భూమేశ్ ఈ అవార్డును మార్చి 03న హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ చేతులు మీదుగా స్వీకరిస్తున్నట్లుగా తెలిపారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద జాతీయ పుస్కారానికి ఎంపిక చేసిన జాతీయ అధ్యక్షులకు ఉ అవార్డ్ సెలక్షన్ కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డ్ రావడం పట్ల భూమేశ్ హర్షం వ్యక్తం చేస్తూ భవిష్యత్ లో మరింత విస్తృతంగా విద్యార్థుల ఆత్మహత్యల నిర్మూలన కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ అవార్డ్ ను జె జె ఎస్ సంస్థ ఆశయాల కోసం కృషి చేస్తున్న సభ్యులకు సైకాలజిస్ట్ లకు, వ్యక్తిత్వ వికాస నిపుణులకు అంకితం చేస్తున్నట్లుగా భూమేశ్ పేర్కొన్నారు. తమ సంస్థ కార్యక్రమాలను నిస్వార్థంగా ప్రచారం చేస్తూ తమకు సహకరిస్తున్న పత్రిక విలేకరుల మీడియా ప్రతినిధులందరికి పేరు పేరున భూమేశ్ కృతజ్ఞతలు తెలిపారు.

Printed, Published andowned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana.
Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.'Editor: B. Devadas.
RNI No.52865/93.
E-mail :netinijam93@gmail.com.